విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతోసహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 73301 ఉదయం ★★★ Regd. No. H/VJ/47

విశాలాంధ్ర

704648

సంపుటి 25 సంచిక 130 | విజయవాడ 25—8—75 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

ఉచితంగా పుస్తకాలు కావాలా?

ఒక మహోన్నతుని జీవిత చరిత్రను తెలిపే అందమైన ఉచిత పుస్తకం మీరు కావాలనుకుంటే మాకు వ్రాయండి పోస్టు ఖర్చులుకూడ మేమే భరించి ఆ అందమైన పుస్తకాన్ని మీకు ఉచితంగా పంపుతాము. ఫార్ కార్నర్స్ పోస్టుబాక్స్ 315, విజయవాడ-2. FAR CORNERS

ఇదీలోకం

ఈ చీర చాలా బాగుందండీ, ఏ షాపులో కొన్నారండీ?

రు. 523 కోట్ల రక్షణ ఉత్పత్తులు

రక్షణ శాఖ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 24

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలతోసహా రక్షణ ఉత్పత్తుల యూనిట్‌లలోను, అవడి భారీవాహన ఫ్యాక్టరీలోను. మజగాన్ రేవు, హిందూస్థాన్ ఏరోనాటిక్స్, భారత్ ఎలక్ట్రానిక్స్, గోవా నౌకా కేంద్రం, భారత్ ఎర్త్ మూవర్స్, గార్డెన్ రీచ్ వర్క్‌షాపుల వంటి ప్రభుత్వరంగ యూనిట్లలో 1974-75 సంవత్సరంలో రు. 523 కోట్ల విలువ చేసే ఉత్పత్తులు జరిగాయి.

డైరెక్టొరేట్ - జనరల్‌తో సంబంధించిన 31 పరిశ్రమలను పరిశీలించగా, రు. 363 కోట్ల విలువచేసే వాహనాలు, జనరల్ స్టోర్స్, ఆయుధాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, యంత్రసిరింగ వస్తువులు యీ సంవత్సరం ఉత్పత్తి అయినట్లు రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీరామ్‌నివాస్ మీర్డా, యీ వారం ప్రారంభంలో కాన్పూరులో చెప్పారు

చీఫ్ ఇన్‌స్పెక్టరేట్ జనరల్ స్టోర్స్‌ను యీ సంవత్సరం జూన్‌లో అప్‌గ్రేడ్ చెయ్యడం జరిగిందనీ దానికి కంట్రోలర్ అండ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ స్టోర్స్ అని పేరు మార్చడం జరిగిందనీ, అక్కడ 60 లేదా రేటురీలోను సంస్థలలోను 18 వేల పరికరాలను పరీక్షల చేయడం జరుగుతున్నట్లు చెప్పారు డి.జి. ఐ, లేబొరెటరీలలోనిదుపై పేటురంగ ఉత్పత్తులను పరీక్షించి, రు. 14 లక్షలు సంపాదించింది.

వివిధ రక్షణశాఖ యూనిటు పౌర వినియోగానికి సంబంధించిన ఉత్పత్తులు ఉత్పత్తి చెయ్యడానికి వీలుగా వివిధ రక్షణ ఉత్పత్తి యూనిట్లను మార్చడం జరిగిందని, కాన్పూరులో రు 20 లక్షల వ్యవయంతో నిర్మించిన సాంకేతికభవనానికి శ్రీ మీర్డాప్రారంభోత్సవం చేస్తూచెప్పారు కంట్రోలర్ అండ్ ఇన్‌స్పెక్షన్ జనరల్ స్టోర్స్ పెట్టేందుకు ఆ భవనం నిర్మించబడింది.

అజేయమైన భారత్ సోవియట్ మైత్రి

సమాచార శాఖమంత్రి శ్రీ శుక్లా ప్రసంగం

అహ్మదాబాద్, ఆగస్టు 24

భారత్-సోవియట్ మైత్రి దానంతట అదేఏటిష్టమై అనియోలోచాంతి, సుస్థిరతలను పుష్టించిందని ఈ మైత్రి కొనసాగినంత కాలం ఏశక్తికూడా ఈ ప్రాంతంపై పట్టు కలిగి వుండబోదని సమాచారశాఖ మంత్రి శ్రీ వి. సి శుక్లా నేడు యిక్కడ భారత - సోవియట్ స్నేహసహకార ఒప్పందం నార్గవ వార్షికోత్సవ సదస్సులో అన్నారు.

దేశ ప్రగతిని నిలిపివేసే సామ్రాజ్యవాద శక్తుల దుష్ట ఎత్తుగడను భగ్నంచేసేటంత ఎత్తైనదిగా భారత్ వున్నదని అయన అన్నారు.

ప్రపంచంలోని ప్రభుత్వాలను కూలద్రోయటంలో సామ్రాజ్యవాదం చురుకుగా పనిచేస్తూన్నది. అటువంటి శక్తులు భారత దేశంలోకూడా వున్నాయి. కాని వానిని దెబ్బకొట్టేందుకు మన ప్రజలు ఐక్యంగా వున్నారు అని అయన అన్నారు

ఇటువంటి శక్తులకు అండ యిచ్చిన వారిని నిరంతరం విమర్శిస్తూ కర్కిబంధమైన భారత్ - సోవియట్ మైత్రికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నది వీరేనని శ్రీ శుక్లా వివరించారు.

అతి క్లిష్ట సమయాల్లో మనకు అదుకున్న సోవియట్ మన అంతరంగిక వ్యవహారాల్లో ఎప్పుడూ జోక్యంచేసుకోలేదని అది చేసే సహాయం ఎటువంటి షరతులు లేనిదని ఆయన అన్నారు,

భారత్ ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి సోవియట్ కొరుతున్నది ఉక్కుపరిశ్రమల స్థాపనలో సహాయపడింది భారత్ తన కాళ్ళపై తాను నిలబడటం సామ్రాజ్య వాదులకు యిష్టంలేదు సామ్రాజ్యవాద దేశాలకు కుదిరిన ఆర్థిక ఒప్పందాలన్నీ మన ప్రయోజనాలకు విరుద్ధమైనవిగా తరువాత రుజువైందని మంత్రి అన్నారు

భారతదేశంలో నూనె వనరులకు అవకాశంలేదని కొద్దికాలం క్రితం కొందరు పశ్చిమ దేశాల నిపుణులు అభిప్రాయపడ్డారు. కాని యిపుడు ఫలితాలు అందుకు విరుద్ధంగా వున్నాయని శ్రీ శుక్లా అన్నారు.

కొద్ది సంవత్సరాల్లో భారత్ నూనె విషయంలో స్వయం సమృద్ధికావడమే కాకుండా ఎగుమతులుకూడా చేయగలదని సమాచార మంత్రి స్పష్టీకరించారు.

భారత్‌లో నూనె త్రవ్వకాలను చేపట్టేందుకు కొన్ని విదేశీ నూనె కంపెనీలు పేట ఎటాయించాయి. మనం ఎప్పుడూ వాటిపై ఆధారపడి వుండేందుకు వేసిన ఎత్తు యిదని శ్రీ శుక్లా తెలిపారు

భారత్-సోవియట్ మైత్రి దేశ సత్వర పురోభివృద్ధికి, ప్రత్యేకించి గ్రామీణ, సాంకేతిక రంగాల పురోగతికి తోడ్పడుతుందని అన్నారు.

మన రెండు మహత్తర దేశాల ప్రజల మధ్య గల స్నేహాన్ని దాని చిత్రపటాలు పరో విధంగా పక్రికరిస్తున్నాయి. ఇటువంటి తప్పుడు వుక్కార్ల వ్యాప్తికి అవకాశమే లేదని మంత్రి అన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యం.ఎస్ సోలాంకి భారత్-సోవియట్ మైత్రి సాటి లేనిదని అన్నారు

(యు. ఎన్ ఐ)

అవినీతిపరులకు సరియైన భద్రతతేదు

శ్రీ కరుణాకరన్ హెచ్చరిక

కోజికోడ్, ఆగస్టు 21

అవినీతిపరులు నిర్లక్ష్యపరులైన ప్రభుత్వ అధికారులకు సర్వీసుభద్రత వుండదని, కేరళ హోంమంత్రి శ్రీ కరుణాకరన్ నేడు హెచ్చరించారు.

సంపూర్ణవ్యతిరేక శక్తులు అని ఏకాంతంలో వున్నా ఉపేక్షించేదిలేదని అయన అన్నారు.

అనుభవమే మంచి బోధకుడని, గత అనుభవం దృష్ట్యా ఇటీవల కేంద్రం తీసుకున్న చర్యలను ప్రజలు ఉత్సాహిస్తున్న అభ్యర్థించారని ఆయన అన్నారు

గత రెండు మాసాల్లో కేరళలో ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమం అమలు సంతృప్తికరంగావున్నదని అయన అన్నారు.

రాష్ట్రంలో సాధారణ పరిస్థితి మెరుగైందనీ నేరాల సంఖ్యకూడా తగ్గిందని అయన అన్నారు.

ఆర్థిక కార్యక్రమం అమలు ప్రాధాన్యత

కేరళ ముఖ్యమంత్రి ప్రసంగం

తిరువనంతపురం, ఆగస్టు 24

ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాన్ని అన్ని దశలలో గ్రామస్థాయి నుండి మొదలుకొని ప్రజలపూర్తి సహకారంతో అమలు జరిపినచో అది సోషలిజం స్థాపన దిశగా ఒక పెద్ద ముందంజ అవుతుందని కేరళ ముఖ్య మంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడు యిక్కడ ఐక్యసంఘటనవార్డీల కార్యకర్తల సమావేశంలో అన్నారు

ఉత్పత్తి, ఎంపిలీ రంగంలో కూడా ప్రజల చురుకైన భాగస్వామ్యానికి ఏర్పాట్లు వుండాలని అయన అన్నారు

అన్ని సమస్యల పరిష్కారానికి యింద్ర జాలం ఏదీ లేదని చెపుతూ నూతన ఆర్థిక కార్యక్రమం అమలును బాధ్యతగా స్వీకరించాలని అయనన్నారు.

సమావేశానికి ఐక్యసంఘటన అనుసంధాన కమిటీ జిల్లా కన్వీనరు శ్రీ కాత్రి కేయన్ అధ్యక్షత వహించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె శంకరనారాయణపిళ్ళై స్వాగతం చెప్పారు.

బొగ్గు గని కప్పుకూలి ముగ్గురు మృతి

బెల్లంపల్లి, ఆగస్టు 24

రామకృష్ణపురంలో అర్. కె. 4 ఇన్‌క్లైయిన్‌లో ఈనెల 22 శనివారం బొగ్గు గని కప్పుకూలడంచేత కోల్‌ఫిల్లర్స్ శ్రీ గ్రందం శ్రీ నరసయ్య, సాహెబ్ హుస్సేన్ మృతి చెందారు. మరికొంతమంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు.

ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి, ఈ ప్రమాదానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏంగరేజీ వరర్కర్స్ యూనియన్ డిమాండు చేసింది

మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు నంతాపాన్ని తెలియచేసింది.

సాయుధ దళాల తిరుగుబాటు ప్రమాదం లేదు:

ప్రధానమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 24

సాయుధ దళాలు తిరుగుబాటుచేసే నిజమైన ప్రమాదం వున్నదని తాను భావించటం లేదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

అమెరికా టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తిరుగుబాటుకు పైన్యాలను రెచ్చగొట్టడం, ప్రజల్లో, గందరగోళాన్ని సృష్టించిందని ప్రధాని అన్నారు.

దేశంలో నెమ్మదిగా మామూలు పరిస్థితి ఏర్పడుతున్నదని, అయితే, అత్యవసర పరిస్థితి ఎప్పుడు యెత్తివేయట జరుగుతుందో ప్రస్తుతం చెప్పలేనన్నారు.

భారతప్రభుత్వాన్ని దెబ్బతీసేందుకు సి. ఐ. ఎ. తదితర అమెరికా సంస్థలు ఏమిచేస్తున్నాయో అని ప్రశ్నించగా సి. ఐ. ఎ. అమెరికాలో ప్రజలను వ్యతిరేకంగాను, భారతదేశంతో సహా అనేకదేశాల ప్రజలకు వ్యతిరేకంగాను అనేక కుట్రలు కొనసాగించిన, కొనసాగిస్తున్న అంశం అమెరికా పత్రికలే బయట పెట్టాయనీ అయితే ఒక్కొక్కప్పుడు సి ఐ ఎ కార్యం వున్నప్పటికీ దానిని రుజువు చెయ్యడం కష్టమనీ చెప్పారు.

రాజ్యాంగ సవరణపై సుప్రీంకోర్టు అధికారం

పార్లమెంటుకు జరిగిన ప్రధాన మంత్రి ఎన్నికను కోర్టులో సవాలు చెయ్యడానికి వీలులేకుండా ఇటీవల రాజ్యాంగంలో ప్రవేశపెట్టిన సవరణలు ఎంతవరకు చట్టబద్ధం అన్న అంశంపై సుప్రీంకోర్టు తన నిర్ణయాన్ని ప్రకటించేందుకు అధికారం కలదని శ్రీమతి ఇందిరా గాంధీ చెప్పారు.

ఆ నిర్ణయాన్ని నిర్ణయించే హక్కు సుప్రీంకోర్టు వుంది. కాని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంయొక్క సారం మేరకు ప్రభుత్వ నిర్వహిణ కార్యకలాపాలకు సంబంధించినంత వరకు పార్లమెంటుకే ఉన్నత అధికారం వుంటుందన్నారు.

రాజ్యాంగ సవరణ చెల్లదని సుప్రీంకోర్టు తెలియజేస్తే కోర్టు తీర్పును అంగీకరిస్తానా అని ఆ ప్రతినిధి అడిగాడు. అది ఊహాగానం అని ఆమె సమాధానం చెప్పారు. అంతకుమించి తన కేసుకు సంబంధించిన అంశాలపై తాను వ్యాఖ్యానించేది లేదనీ, అందుకు సంబంధించిన అంశాలు కోర్టులో వుండటమే కారణమనీ అన్నారు

న్యాయస్థానాలకు, పార్లమెంటుకు మధ్య, పైరుధ్యంలేదు. వాటిని రెండింటినిసమాన మయినవాటిగానే భావించాలి. అయితే పార్లమెంటరీ వ్యవస్థద్వారా, పార్లమెంటుకు పరిపాలనాధికారాలు దక్కలుచేయ్యబడ్డాయన్నదే అది అధికారం తమకు గలదనీ ఆమె అన్నారు

ఆ ఇంటర్వ్యూలో కొంత భాగాన్ని ఉన్నగ్రహ టెలివిజన్ రేడియో ప్రసారం తీసింది.

నజ్రుల్ ఇస్లాం ప్రభృతుల అరెస్టు

కలకత్తా, ఆగస్టు 24

బంగ్లాదేశ్ ప్రభుత్వం నిన్న ప్రకటించిన మార్షల్‌లా ఉత్తర్వులను ఉపయోగించి మాజీ ఉపాధ్యక్షులు సయ్యద్ నజ్రుల్ ఇస్లాం, ప్రధాన మంత్రి మన్సూర్ అలీ, మొట్టమొదటి ప్రధాని తాజుద్దీన్ అహ్మద్‌లను అరెస్టు చేసింది.

ప్రభుత్వం అరెస్టుచేసిన మొత్తం 26 మంది ప్రముఖులలో వీరు వున్నారు. అరెస్టు అయిన వారిలో మాజీ మంత్రులు ఎ.హెచ్. కామరుజ్జమాన్, అబ్దుస్ సమద్ అజాద్ తదితరులున్నారు.

అవినీతి, బందుప్రీతి, అక్రమ ఆస్తి సంపాదనలకుగాను కామరుజ్జమాన్, అబ్దుస్ సమద్‌లను అరెస్టుచేసినట్లు ఢాకా రేడియో ప్రకటించింది.

ఢాకా, కలకత్తాల మధ్య విమాన ప్రయాణాలు

ఇండియన్ ఎయిర్‌లైన్స్, బంగ్లాదేశ్ విమానాలు యీరోజు 108 మంది ప్రయాణీకులను ఢాకాకు, 108 మందిని కలకత్తాకు చేరవేశాయి.

ఢాకానుండి 14 మంది పాకిస్తాన్ జాతీయులు కరాచీకి బయలుదేరుతున్నారు.

అసాద్‌తో కిసింగర్ చర్చలు

డమాస్కస్, ఆగస్టు 24

అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింగర్ నేడిక్కడ సిరియా అధ్యక్షులు హఫీజ్ అసాద్‌తో పశ్చిమాసియాలో సమస్యపై చర్చించారు

హెన్రీ కిసింగర్ అలెగ్జాండ్రియాలో ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్‌తో చర్చలు జరిపిన అనంతరం డమాస్కస్ చేరుకున్నారు.

అయన డమాస్కస్ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ పశ్చిమాసియాలోని అన్ని పక్షాలకు అమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశమున్నదన్నారు.

అసాద్‌తో చర్చల అనంతరం కిసింగర్ ఇక్కడనుంచి ఇజ్రాయిల్ బయలుదేరారు.

అసుపత్రి సిబ్బందికి టి. యు. హక్కులు

కేంద్రం వివరణ

హైదరాబాద్, ఆగస్టు 24

ప్రభుత్వ ఆస్పత్రులలో ఉద్యోగులు ట్రేడ్‌యూనియన్‌లను ఏర్పాటుచేసుకోవచ్చునని కేంద్ర ప్రభుత్వం వివరణ యిచ్చింది. పారిశ్రామిక వివాదాల చట్టం ఆస్పత్రి ఉద్యోగులకు వర్తించదని ఇటీవల సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పువలితంగా ట్రేడ్‌యూనియన్ చట్టాలహక్కు దెబ్బతినదనికేంద్రం వివరించింది.

ఎ. పి. టి. యు. సి., ఐ. ఎన్. టి. యు. సి., హెచ్. యం. ఎస్. ప్రతినిధులు సమావేశంలో అయన పై విధంగా చెప్పడించారు.

అయితే సిబ్బంది రహస్య బాలెట్‌ద్వారా మెజారిటీ వచ్చిన ఒకే యూనియన్‌కు కట్టుబడి పురదటానికి అంగీకరించాలని సూచించారు.

కోట గ్రామంలో కిలో 1.75 పైసలకు బియ్యం అమ్మకం

గూడూరు, ఆగస్టు 22

నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా కోట గ్రామంలో అఖిలపక్ష అధిక ధరల నిరోధక కమిటీ యాజమాన్యమున మెలగొలకుల బియ్యం కిలో 1 కి 1 75 పైసల వంతున ఆగస్టు మొదటి వారం నుండి అమ్మించడం జరుగుతున్నది

ఈ ప్రభావం గూడూరు టౌన్ చుట్టు ప్రక్కల గ్రామాల మీద పడుతున్నది గ్రామాలలో, మొలగొలుకులవల్లు రైతులవద్ద నిల్వ వుండటమే కారణం.

అక్టోబరులోగా చలన చిత్ర కార్పొరేషన్

ఏలూరులో ఆర్థిక మంత్రి రంగారెడ్డి వెల్లడి

ఏలూరు ఆగస్టు 24

రాష్ట్రంలో ఈ సంవత్సరం గాంధీ జయంతి లోపల ఫిల్మ్ అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆర్థిక, సమాచారశాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడిక్కడ తెలియ చేశారు.

ఇక్కడ నేటి ఉదయం అందికా టాకీస్ థియేటరుకు ప్రారంభోత్సవంచేస్తూ ఫిల్మ్ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలను వివరిస్తూ, ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ పథకాన్ని ఫిల్మ్ నిర్మాతలు, డైరెక్టర్లు, వినియోగించుకొని రాష్ట్రంలో ఎక్కువగా చిత్రాలను నిర్మించాలని కోరారు.

ప్రస్తుతం అవసరానికి సరిపడా థియేటర్ల సంఖ్య రాష్ట్రంలో లేదని, ప్రస్తుతం 812 సర్కస్‌వెంటు టెంటర్లు వున్నాయని, తమిళనాడుతో పోల్చితే జనాభా విస్తీర్ణంలో ఇవి చాలా తక్కువని అన్నారు

ప్రతి 20 వేల జనాభాకు ఒక థియేటరు చొప్పున కనీసం 2500 థియేటర్లు అవసరమని అయన తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో మినీ-థియేటర్లను నిర్మించడానికి నిరుద్యోగులకు, చిన్నతరహా పారిశ్రామికులకు ప్రభుత్వం సహాయంచేసేందుకు యోచన చేస్తున్నదని తెలిపారు

హింసా, మానభంగాలు ప్రేరేపించే వక్రతతో చిత్రాల నిర్మాణాన్ని విడనాడి ప్రజల ఆరోగ్యవంతమైన ప్రవర్తనాన్ని కలిగించే చిత్రాలను నిర్మించాలని నిర్మాతలకు డైరెక్టర్లకు అయన విజ్ఞప్తి చేశారు

అత్యవసర పరిస్థితి దృష్ట్యా మొత్తం దేశం నిర్మాణ కార్యక్రమాలతో ఎదుగుతున్నప్పుడు ఈ సమయంలో ఫిల్మ్‌పరిశ్రమ వెనుకపడకూడదని అన్నారు.

నాటక రంగానికి వేయవలసిన సహాయాన్ని పెంచి చిలుకలు కళాకారులను ప్రోత్సహించడానికి జిల్లా ముఖ్య కేంద్రాల్లో నాటక శాలలు నిర్మాణానికి ప్రజలు ముందుకువచ్చి ఉదారంగా విరాళాలు ఇస్తే, అందుకు తగినట్లుగా ప్రభుత్వం రు 5 లక్షల వరకు గ్రాంటు మంజూరు చేస్తుందని తెలిపారు

వినోదపు పన్ను ఎగవేసేందుకు తప్పుడు పద్ధతులను అవలంబించే ఎగ్జిబిటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు.

ఈ సందర్భంలో జరిగి సభకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ అధ్యక్షత వహించారు.

ఆంధ్రాఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు శ్రీ పి. చంద్రశేఖరరావు కొత్త ప్రొజెక్టరును స్విచ్ ఆన్ చేశారు.

మంత్రికి జూట్ కార్మిక సంఘాల మెమోరాండం

ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డికి జూట్ లేబర్ యూనియన్, జాతీయ జూట్ కార్మిక సంఘం తరపున వినతిపత్రం అందచేశారు.

ఎ. పి. టి. యు. సి. నాయకులు శ్రీ పూడి అప్పలస్వామి, శ్రీ వానపల్లి అదినారాయణ, ఐ. ఎన్. టి. యు. సి నాయకులు శ్రీ అముదాల అప్పలస్వామి ప్రభృతుల నాయకత్వాన 40 మంది జూట్ కార్మికులు ఈ రెగ్యులు జరిపి మంత్రి బసచేసిన జిల్లాపరిషత్ గెస్టుహౌసుకు వెళ్ళి వినతి పత్రం అందజేయడంజరిగింది.

వినతి పత్రంలో జూట్ కార్మికుల నివాస గృహాల నిర్మాణం కొరకు ప్రభుత్వం స్థలం సేకరించి ఇవ్వాలని కోరారు.

అందుకు రామచంద్రాపురంలోని 18 యకరాల 'ఎల్పీల' స్థలం, పశ్చిమబాధలోని 10 ఎకరాలు, మోతే గంగిరాజుతోట అనువుగా వుంటాయని వినతి పత్రంలో సూచించారు

బంగ్లా ప్రభుత్వానికి సోవియట్ గుర్తింపు

కలకత్తా, ఆగస్టు 24

అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్ నాయకత్వాన గల బంగ్లాదేశ్ నూతన ప్రభుత్వాన్ని సోవియట్ యూనియన్ గుర్తించిందని బంగ్లాదేశ్ రేడియో తెలిపింది

బంగ్లాదేశ్ ప్రజా రిపబ్లికతో పూర్తి సహకారం స్నేహసంబంధాలు కలిగి వుంటామని సోవియట్ యూనియట్ యూనియన్ హామీ నిచ్చిందని ఉదయం 7 గంటల ప్రకటనలో రేడియో తెలిపింది.

అన్నిదేశాలతో అవగాహన, సహకారం స్నేహసంబంధాలను కొనసాగించటం జరుగుతుందని, అన్ని అంతర్జాతీయ ఒప్పందాలు గౌరవించటం జరుగుతుందని బంగ్లాదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికూడ సోవియట్ యూనియన్ హర్షం ప్రకటించిందని రేడియో తెలిపింది.

ఢాకాలోని సోవియట్ బార్డ్‌డిడి ఎంబాసీ యీరోజు ఉదయం అధ్యక్షులు అహ్మద్‌ను కలుసుకుని తమ ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియచేశారని రేడియో ప్రకటించింది.

బంగ్లాదేశ్ నూతన ప్రభుత్వాన్ని మరో నాలుగు దేశాలు గుర్తించాయని బంగ్లాదేశ్ రేడియో నేడు తెలిపింది.

నెదెర్లియం, మొరాక్కో, అర్జంటైనా, దక్షిణ కొరియా నేడు గుర్తించాయి. దీనితో నూతన ప్రభుత్వానికి గుర్తించి విచ్చిన దేశాల సంఖ్య 22 కి పెరిగాయని బంగ్లాదేశ్ రేడియో పేర్కొంది.

భషానీ విడుదల

బంగ్లాదేశ్ వృద్ధనాయకులు అక్షల్ భాషీద్‌ఖాన్ భషానీ నిన్న అస్పత్రినుండి విడుదలయ్యారని కూడా ఢాకా రేడియో తెలిపింది.

అస్పత్రినుండి విడుదలైన భషానీ తంగైల్ జిల్లాలోని స్వగ్రామం సంతోష్‌కు వెళ్ళిపోయారు

యథావిధిగా రేవుల్లోపని

చిట్టగాంగ్, భాల్నా, టుంకా యితర నదీ రేవులలో యథావిధిగా పనిసాగిపోతున్నదని, అవి 24 గంటలు పనిచేస్తూనే వున్నాయనీ రేడియో తెలిపింది

రేవుల్లో లోడింగు, అన్‌లోడింగుమామూలుగా సాగుతున్నది.

జాతీయ భీమా కంపెనీ అధికారి పట్టివేత

కాచిన్, ఆగస్టు 24

ఒక లారీకి సంబంధించి రద్దుఅయిన పాలసీని పరిష్కరించినందుకు ఒక వ్యక్తి నుండి రు. 60 లంచం పుచ్చుకుంటున్న జాతీయ భీమా కంపెనీ అసిస్టెంటు బ్రాంచి మేనేజరును నేర పరిశోధకశాఖ వారు పట్టుకొని కేసు రిజిష్టరు చేశారు

గ్రీక్ మాజీ నియంతకు మరణశిక్ష

ఏథెన్స్, ఆగస్టు 24

గ్రీక్ మాజీ అధ్యక్షులు, నియంత జార్జి పాపాడో పౌలస్, మరో యిద్దరు సహచరులకు విధించిన మరణ శిక్షను అమలు పరచటం జరగదని ప్రభుత్వం విన్న ప్రకటించింది.

1967 లో ప్రభుత్వాన్ని సైన్యం హస్తగతం చేసుకోవటానికి నాయకత్వం వహించినందుకు ఏథెన్స్ కోర్టు వీరికి మరణశిక్ష విధించింది.

మరణశిక్షప్రకటించిన వెంటనేగ్రీక్ అధికారవర్గాసంస్థ విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ వారికి క్షమాదానం ప్రకటించే విషయాన్నిప్రభుత్వంఆలోచిస్తున్నదనితెలిసింది.

బొగ్గు గనుల్లో ఇనుప కడ్డీల వినియోగం

బెల్లంపల్లి, ఆగస్టు 24

బెల్లంపల్లి ఏరియాలో ఇనుప కడ్డీల వినియోగం ప్రారంభమైంది. ఇనుప కడ్డీలతో గనుల్లో పైకప్పు నిర్మించడం జరుగుతుంది. ఇనుప కడ్డీల వినియోగం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అధికారులు తెలిపారు.

విదేశీశక్తుల ప్రోత్సాహంతో ఆనంద్‌మార్గ్ నీచమైన కుట్ర

మాజీ ఆనంద్‌మార్గీయుని వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 24

ఆనంద్ మార్గ్ మత ముసుగు అంతా అమాయకులను మోసగించే దుకు, భారత వ్యతిరేక విదేశీశక్తులు సహాయం అందుతున్న, ప్రోత్సహిస్తున్న నీచమైన కుట్రను మరుగు పరచేందుకు మాత్రమేనని ఆనంద్ మార్గ్ మాజీ అనుయాయుడు తెలియజేశారు.

తిరుగుబాటుచేసి, మార్గు నుండి బయట కొచ్చిన మాజీ ఆచార్య, కసాలక్ శ్రీ నావల్ కిశోర్ ఆనంద్‌మార్గ్ నిజస్వరూపాన్ని తాజా "పెక్యులర్ డెమోక్రసీ" పత్రికలో వివరిస్తూ యీ విషయాన్ని బయటపెట్టారు. ప్రస్తుత నిషేధింపబడిన ఆనంద్ మార్గ్ అది లక్ష్యం అవసరమైతే హింసాయుత పద్ధతుల ద్వారా దేశంలో అధికారాన్ని హస్తగతం చేయగోవటమేనని అయన తెలిపారు

ఆనంద్‌మార్గ్ చిన్న స్థాయి నుండి ఎలా పెరిగిందో భారతీయ విదేశీ వర్గాల నుండి ధారాళంగా డబ్బు ఎలా ప్రవహించిందో, ముఖ్యులను హత్య చేసేందుకు ఒక ముఠాను ఎలా ఏర్పాటు చేయటం జరిగిందో కూడా శ్రీ నావల్ కిశోర్ వివరించారు.

పంజాబులోకి ప్రత్యేకించి పోలీసు సర్వీసులలోకి ఆనంద్‌మార్గ్ తొరబడిందని అయన అన్నారు చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ఆనంద్ మార్గ్ ఎకడ్వందిగారూపొందించిన పథకం వున్నదని తెలిపారు.

ఆనంద్‌మార్గ్‌పైనా, దాని అనుబంధ సంస్థలపైనా విధించిన నిషేధం, జాతికే తీవ్రహాని కలుగచేసే విదేశీ ప్రోత్సాహం గల కుట్రను తుంచి వేసేందుకు దోహదం చేసింది

పైకి కనిపించే ఆనంద్‌మార్గ్ విప్లవకర మత వైఖరి అనేకమంది మేధావులను, విద్యావంతులను, చిత్తశుద్ధిగల వారిని తన లోకి ఆకర్షించింది ఆనంద్ మార్గ్ లో వయస్సు మళ్ళిన వారినిగాక యువకులను చేర్చుకోవాలని ఉద్దేశంతో ఆనంద్ మార్గీయులు అనేకపాడ్లు కాలేజీలు, యూనివర్శిటీలలోకి ప్రవేశించారు.

ఆ తర్వాత పోలీసు సెంట్రల్ ఎక్సైజ్, ఆదాయపన్ను, అమ్మకంపన్ను, యింకా యితర శాఖలలో అధికారులయిన మార్గ్ అనుయాయులు నిధుల వసూలుకు పంపించటం జరిగింది అధికార పదవిని సాధ్యమైనంతమేరకు దుర్వినియోగంచేసి ఈ అనుయాయులు పెద్ద మొత్తంలో నిధులు వసూలు చేశారు నిరంతరం డబ్బు ప్రవహించేటట్లు చేశారు.

ఆనంద్‌మార్గ్‌లో డబ్బు మంచినీళ్ళలా ప్రవహించింది. భారతీయ, విదేశీయ వర్గాల నుండి ఉదారంగా నిధులు ప్రవహించాయి.

1967 లో మార్గ్ ఏర్పాటు చేసిన "సహాయక కమిటీలో" అధికారులను, నుండి మినహాయించారు. దానితో సంస్థ పానుభూతి పరులైన పారిశ్రామిక వేత్తల నుండి పెద్ద మొత్తంలో నిధులు వసూలు చేసింది. అమెరికన్లు కూడ ఆనంద్‌మార్గ్‌లో చేరటం ప్రారంభమవటంతో మార్గ్ ఇనప్పెక్టర్లలోకి దాల్లు ప్రవహించటం ప్రారంభించాయి.

ఆనంద్‌మార్గ్‌కు డబ్బు సమకూర్చిపెట్టే అవకాశం అది నిర్వహిస్తున్న స్కూళ్ళద్వారా లభించింది. ప్రత్యేక పైపరీక్షలకు డబ్బు వసూలు చేసుకునేందుకు ఉపయోగించుకోవటంజరిగింది అయితే అవిధంగావసూలు చేసిన డబ్బునుఒక్కసారికూడాసహాయక కార్యక్రమాలకు ఖర్చుపెట్టలేదు. ఈ డబ్బునుఆ తర్వాత అనుబంధసంస్థలలో తరలించడం జరిగింది.

ఆనంద్‌మార్గ్ అర్థపైనిక విభాగం తమ అనుయాయులకు గెరిల్లా యుద్ధంలోను, మ్యూనిక్ ఆధ్యయనం, విచ్ఛిన్నకార్యక్రమాలు, గూఢచారి చర్యలు మొదలైన సవాలిలో శిక్షణ యించేందుకు ఉపయోగించబడింది.

ప్రాంతీయ ఉన్మాదం, విచ్ఛిన్న ధోరణులను మరింత ప్రోత్సహించే నీచమైన లక్ష్యంతో అనేక అనుబంధ సంస్థలను మార్గ్ ఏర్పాటు చేసింది.

"విచ్ఛిన్నకర ధోరణులను ప్రోత్సహించటం ప్రధాన లక్ష్యమైన సి. ఐ. ఎ ఎత్తుగడల్లో ఇది భాగమనే అనకాశాన్ని త్రోసిపుచ్చలేము. దేశంలో అధికారాన్ని హస్తగతం చేసుకోవాలనే ఆనంద్‌మార్గ్ బృహత్తర వ్యూహంలో సామాన్య ప్రజల ప్రాంతీయ అభిమానాలను ఉపయోగించుకోవటమే దీని లక్ష్యం.

ఏల్లల పాఠశాలలు, అనాథ శరణాలయాల భవిష్యత్ హోర్‌ప్లేమ్ ఆనంద్‌మార్గ్ కార్యకర్తలను తయారుచేసే కేంద్రాలు మినహా మరొకటికావు. ఇవి వికృత లౌకిక చర్యలకు కేంద్రాలకు నిలయమయ్యాయి అని నావల్ కిశోర్ వివరించారు.

విశాలాంధ్ర

1975 ఆగస్టు 25 సోమవారం

ప్రభుత్వ యంత్రాంగంలో క్షాళనోద్యమం.

ఈనాడున్న ప్రభుత్వ యంత్రాంగానికి పునాదులు వేసింది బ్రిటిష్ సామ్రాజ్యవాద పరిపాలకులు.

ప్రజలను అణచివేయడం, వారిపై అధికారం చెలాయించడం ఆనాటి ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్షణం, లక్ష్యం కూడా. అందుకై ఒక ప్రత్యేకవర్గాన్ని సృష్టించారు. అదే ఐ. సి. ఎస్. నిరంకుశాధివర్గం.

ప్రజలడబ్బే వారికి జీతంగా యివ్వబడేది. కాని ప్రజల జీవితంతో, ప్రజల కష్టసుఖాలతో, వారి యిబ్బందులతో, సమస్యలతో వారికి ప్రమేయంలేదు. ప్రజలపట్ల గౌరవం, మర్యాద అభిమానం, సానుభూతి వారికి ఉండకపోయినా బాధలేదు!

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇండియన్ సివిల్ సర్వీసుపేరు ఇండియన్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీసుగా (ఐ. ఎ. ఎస్)గా మారింది. పేరు మారింది, స్వరూపం కొంచం మారింది కాని మూలస్వభావం, నిరంకుశాధికార మనస్తత్వం మాత్రం మారలేదు. ప్రజల కంటే తాము అతీతులమనే భావం ప్రజల జీవన స్థాయితో ఏమాత్రం పొందికలేనివారి జీవనవిధానం ఏమీ మారలేదు. పై నుండి క్రిందివరకు వివిధ స్థాయిల్లో ప్రభుత్వ యంత్రాంగం యొక్క లక్షణం అదేవిధంగా ఉండిపోయింది. దేశభక్తి కలవారు నిజాయితీపరులు ప్రజాసేవాభిలాషులు కొందరు ఉన్నప్పటికీ మొత్తం పరిస్థితి మారలేదు.

28 సంవత్సరాల స్వాతంత్ర్య కాలంలో ప్రజలు కష్టించి సృజించిన జాతీయ సంపదనంతా కాజేసిన అల్ప సంఖ్యాకవర్గం బయలుదేరింది. ఈ వర్గం ప్రభుత్వయంత్రాంగాన్నిపై నుండి, క్రింది వరకుతమ పడమంత్రపుసిరితో ముంచెత్తిమరింత కలుషితం చేసింది. అన్యాయార్జితాలూ, అక్రమలాభాలలోఒకవంతుఅధికార బృందానికి వాటాగా పంచియిచ్చే పద్ధతినిసర్వసామాన్యమైపోయింది. అవినీతి లంచగొండితనం "అభ్యుదయ పరంపరాభివృద్ధి"గా తామర తంపరగా వృద్ధిఅయినవి. స్మగ్లర్లు, బ్లాక్ మార్కెటీర్లు, బ్లాక్ మనీ దారులు, తదితర సంఘ వ్యతిరేకశక్తులు ఆర్థిక నేరస్తులు విచ్చలవిడిగా విజృంభించారు.

అవినీతి, లంచగొండితనం, అక్రమార్జన "ఇందుగల దందు లేదని సందేహము వలదు" అన్నది నానుడి అయింది. అందుచే స్వార్థపరవర్గాలమీద ఒకవైపు, అవినీతి, లంచగొండి, అసమర్థ అధికార బృందం మీద మరొకవైపు ద్విముఖ పోరాటంగా జరిపితే కాని ఈ రుగ్మతకు నివారణోపాయం వేరేలేదన్న విషయం తేలిపోయింది.

నేడు దేశంలో ఏర్పడ్డ క్లిష్ట రాజకీయ, ఆర్థిక పరిస్థితుల్లో ఈ ద్విముఖపోరాటం అనివార్యమైంది. ఈ పోరాటం దేశమంతటా ఎంత పరిమిత స్థాయిలోనైనా ప్రారంభం కావడం శుభసూచకం.

మన రాష్ట్రంలోకూడా అవినీతిపరులు, అసమర్థులుఐన అధికారబృందాన్ని తొలగించే కార్యక్రమం ప్రారంభం కావడం హర్షించదగిన విషయం. ఇప్పటికి 160 మందిని గుర్తించడం, 51 మందిచే నిర్బంధంగా పదవీవిరమణ చేయించడం జరిగింది ఇది ఏడుశాఖలకుచెందిన జాబితామాత్రమేననీ, ఇంకా మిగిలిన శాఖలలో నిర్బంధ పదవీ విరమణ చేయించబడేవారి జాబితా ప్రకటించబడుతుందనీ ముఖ్యమంత్రి తెలిపారు

అన్ని స్థాయిల్లోను వ్యాపించివున్న అవినీతినిదాక్షిణ్యంగా నిర్మూలించడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని క్షాళనచేయడానికి ప్రారంభమైన ఈ కార్యక్రమం మరింత ఉధృతంచేయడంద్వారా అదే సమయంలో స్వార్థపర వర్గాలపైనా, ఆర్థిక నేరస్థులపైనా ఇతోధిక చర్యలద్వారా ప్రజలలో నూతనోత్సాహం, కదలిక, ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమం అమలుపట్ల విశ్వాసం, సహకారదృష్టి ఏర్పడుతాయనడంలో ఎట్టి సందేహం లేదు.

వ్యవసాయ కార్మికులపై ధనాఢ్యవర్గాల దౌర్జన్యం

సాగుచేసుకుంటున్న భూములనుండి బేదఖల్ చేస్తున్నట్లు కర్నాటక మంత్రి వెల్లడి

బెంగుళూరు ఆగస్టు 23

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 10 సంవత్సరాలకు పైగా పట్టుత్వ భూములను సాగుచేసుకుంటున్న షెడ్యూలీకులాలవారు, గిరిజనులు, ఇతర బలహీనవర్గాల వారు మూడవవంతులేని వ్యవసాయ కార్మికులను అగ్రకులాలవారు దయాదాక్షిణ్యాలు లేకుండా వెళ్ళగొడుతున్నారని అనేకమంది తనకు రాయబారాల ద్వారా తెలియజేశారని కర్ణాటక సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ రాచయ్య ఆబీదల ఎత్రికా విలేకరులకు చెప్పారు.

కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు, అగ్రకులాలకు చెందిన స్వార్థపరులు కొందరు తట్టవ్యతిరేకంగా ప్రభుత్వ భూములు సాగుచేసుకుంటూ వాటినితమఆధీనంలో వుంచుకొని అనుభవిస్తున్నారనీ పైగా బలహీనవర్గాలను బెదిరిస్తున్నారని కూడా వలవురు తనకు తెలియచేశారని ఆయన అన్నారు

కొన్ని గ్రామాల్లో షెడ్యూల్ కులాలు, జాతులు, బలహీనవర్గాల వారిని ప్రభుత్వ భూములనుండి వెళ్ళగొట్టి వాటిని వలసకు బదికలిగిన వర్గాలకు యిచ్చిన విషయం గూడా ఎత్రికల్వారికి తెలుసునని శ్రీ రాచయ్య అన్నారు

సిరిమావోకు ఎల్.ఎస్.ఎస్. పార్టీ లేఖ

కొలంబో, ఆగస్టు 23

ప్రస్తుతంవున్న మంత్రివర్గం యథావిధిగా కొనసాగాలనీ, ప్రధాని శ్రీమతి సిరిమావో తలపెట్టిన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణను అమోదించరాదని లంక సమసమాజ్ పార్టీ నిర్ణయించింది

ఆ పార్టీ కేంద్ర కమిటీ పై మేరకు శ్రీమతి సిరిమావోకు తమ నిర్ణయం తెలుపుతూ లేఖ వ్రాసింది.

ఐక్య సంఘటనలో రెండవ పెద్ద పార్టీ అయిన ఎల్ ఎస్. ఎస్. పి. తరపున శ్రీలంక మంత్రివర్గంలో ముగ్గురు సభ్యులున్నారు.

గ్రంథాలయ సంస్థల సిబ్బంది సర్వీసులు

ప్రాంతీయతరణ అవసరం లేదని ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 23

"జిల్లా గ్రంథాలయ సంస్థల సిబ్బంది సర్వీసులను ప్రాంతీయతరణ చేయవలసిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

అయితే మిగతా స్థానిక సంస్థల సిబ్బందికి వుండే అన్ని సౌకర్యాలు వీరికి కూడా యిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ సంస్థలకు రు 57 లక్షలు గ్రాంట్ యిన్ ఎయిడ్‌గా మంజూరు చేసింది.

మంజూరుచేసిన ధనం పుస్తకాలకు మాత్రమే ఖర్చుపెట్టాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ సంస్థల్లో భవిష్యత్తులో పర్మనెంట్ పుల్‌టైమ్ సిబ్బందిని నియమించడాన్ని నిషేధించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. పార్ట్ టైమ్ సిబ్బందిని మాత్రమే నియమించుకోవడానికి అనుమతిస్తారు

లైబ్రరీ సెస్సు పెంపు

జిల్లా గ్రంథాలయ సంస్థల వనరులను పెంచే ఉద్దేశంతో లైబ్రరీ సెస్సు రేటును 4 పైసల (రూపాయకు) నుండి 8 పైసలకు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

కిటుంబ పెన్షన్, గ్రాట్యూటీ, జనరల్ ప్రావిడెంటు ఫండు, రుణాలు, అడ్వాన్సులు మంజూరు, ఉచిత వైద్య సౌకర్యం వగైరా అన్ని సౌకర్యాలు గ్రంథాలయ సంస్థల సిబ్బందికి మిగతా స్థానిక సంస్థల సిబ్బందితో సమానంగా ఉన్నాయి.

గుంటూరులో మల్లయ్యలింగం నగర్

గుంటూరు ఆగస్టు 22

గుంటూరు పట్టణంలోని పొన్నూరు రోడ్డులో కొత్తవారు ఆఫీసు దురుగల 3 యకరాల స్థలంలో ప్లాట్లువేసి యిచ్చి కట్టుకొనుటకుగాను చేర్పాటు చేయబడిన స్థలానికి "మల్లయ్యలింగం నగర్" అని నామకరణం చేయబడింది. యీ సందర్భంగా యీ నెల 18 వ తేదీ జరిగిన సమావేశానికి శ్రీ పీ. పుల్లా అధ్యక్షత వహించారు పట్టణ కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి జి వి కృష్ణారావు, కార్మిక నాయకులు జి సూర్యం, కొట్ట వెంకటేశ్వర్లు ప్రసంగించారు. సయ్యద్ రహీముద్ వందన సమర్పణ చేశారు

పరిశ్రమల ఆధునీకరణ

విశాఖపట్నం, ఆగస్టు 22

కర్మాగారం ఉత్పత్తి పెంచుటకు ప్రస్తుతమున్న పరిశ్రమలను ఆధునీకరణ చేసే కార్యక్రమాన్ని కేంద్రం త్వరలో చేపట్టనున్నది.

విశాఖపట్నంలో పారిశ్రామికాభివృద్ధికి జరుగుతున్న ముమ్మర కార్యక్రమంలో పాల్గొంటున్న కేంద్ర పరిశ్రమల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని సూచన ప్రాయంగా తెలిపారు.

కొత్తపరిశ్రమలు స్థాపించడంకన్నా ప్రస్తుతమున్న పరిశ్రమల నిర్వహణ శక్తిని పెంపుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ కాట్టం శ్రీరామమూర్తి నాయుడిని విడుదలచేసి, స్వయం ఉపాధి పథకక్రింద మంజూరు చర్యలను వేంచిపెడతారు

దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ ఆర్. ఎస్ సూర్యనారాయణరాజు మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధికివున్న సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు

స్థానికంగా లభించే ముడి పదార్థాలను స్థానిక పరిశ్రమలకు పూర్తిగా వినియోగంలోకి తేవాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ డైరక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ కోరారు.

గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమల అవకాశాలపై నివేదిక

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ త్వరలో గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల్లో పరిశ్రమలను నెలకొల్పడానికి గల అవకాశాలపై త్వరలో నివేదిక అందజేస్తుందని పారిశ్రామిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ కాట్టం శ్రీరామమూర్తి నేడిక్కడ తెలిపారు.

పారిశ్రామికాభివృద్ధి ముమ్మర కార్యక్రమంలో భాగంగానూ, గిరిజన ప్రాంతాలతో సహా అన్ని ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధి జరగాల్సిన అవసరం వుందని, ప్రతి జాలూకాలోను ఒక పరిశ్రమను నెలకొల్పడానికి చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

ఇంజనీరింగ్ పరికరాల పరీక్షా కేంద్రం

ఇనుము పరిశ్రమదారులు తమ ఉత్పత్తుల ప్రమాణాలను పరిక్షించుకొనేందుకు వీలుగా ఇంజనీరింగ్ పరికరాల పరీక్షా కేంద్రం రాష్ట్రంలో మొదటిసారిగా ఇక్కడ నెలకొల్పబడుతుందని పరిశ్రమల శాఖ డైరక్టర్ శ్రీ పి. ఎస్. కృష్ణన్ నేడిక్కడ వెల్లడించారు.

ఇట్లాంటి కేంద్రాలు యితర ప్రాంతాలలో కూడా నెలకొల్పబడుతాయని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు చెందిన పారిశ్రామికులకు శిక్షణ యిచ్చేందుకు లఘుపరిశ్రమల అభివృద్ధిసంస్థ త్వరలో కార్యక్రమాన్ని చేపడుతుందని సంస్థ చైర్మన్ శ్రీ సి. యస్. శాస్త్రి తెల్పారు.

అనిపాబాద్ వ్యవసాయ కార్మికుల సదస్సు

బెల్లంపల్లి, ఆగస్టు 24

అనిపాబాద్ తాలూకా వ్యవసాయ కార్మికుల సదస్సు ఈనెల 20 వ తేదీన బెల్లంపల్లిలో జరిగింది. 10 గ్రామాలనుండి 82 మంది కార్యకర్తలు హాజరయారు.

సదస్సుకు గురజాల మండాయతీసర్పంచ్ శ్రీ వి. వెంకయ్య అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి రంగారావు, జిల్లా వ్యవసాయ కార్మికసంఘ ఉపాధ్యక్షులు శ్రీ బి నారాయణ, జాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. సత్యయ్య, శ్రీ రాజనాల సుబయ్య ప్రసంగించారు.

శ్రీ బి నారాయణ అధ్యక్షులుగా, శ్రీ తాళ్ళపల్లి బాపు ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎస్. రామయ్య కార్యదర్శిగా మరో 21 మంది సభ్యులతో జాలూకా వ్యవసాయ కార్మిక సంఘం ఎన్నికైంది.

బంగ్లాదేశ్ అధ్యక్షులు ముజిబుర్ రహ్మాన్ హత్యను ఖండిస్తూ సదస్సు తీర్మానించింది

వ్యవసాయ కార్మికుల వేతనాలను నిర్ణయించుటకు ప్రభుత్వం అన్నివసతులతో కూడిన రుణాలపై మారిటోరియం ప్రకటించాలని సదస్సు మరొక తీర్మానంలో కోరింది.

చెవుటూరులో వ్యవసాయ కార్మిక సంఘం ఏర్పాటు

మైలవరం, ఆగస్టు 24

కృష్ణాజిల్లా మైలవరంబాక్ చెవుటూరులో యీనెల 20 వ తేదీన శ్రీ గొనవర్తి దేవదానం అధ్యక్షతన వ్యవసాయ కార్మికుల సమావేశమై శ్రీయుతులు రామిశెట్టిరామయ్య అధ్యక్షులుగా, కంభంపాటి వెంకటేశ్వర్లు కార్యదర్శిగా, ఐదుగురుకార్యవర్గ సభ్యులతో గ్రామ వ్యవసాయ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

మైలవరంబ్లాక్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ సి. హెచ్. కోటేశ్వరరావు తాతీయ పరిస్థితులను, గ్రామ కమ్యూనిస్టులు తాతీయ కార్యదర్శి వ్యవసాయకార్మిక సంఘ అవశ్యకతను వివరించారు. (వి. వి)

ఇజ్రాయిల్ సస్పెన్షన్‌పై నిర్ణయం వాయిదా

అలీన దేశాల రాయబారులచే

లిమా (పెరూ), ఆగస్టు 24

అక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఇజ్రాయిల్‌ను సస్పెండ్ చేసే ప్రతిపాదనపై నిర్ణయాన్ని ఎడిసిన దేశాల రాయబారుల సమావేశం నిన్న ఇక్కడ నిర్ణయించింది.

రాజకీయ స్వరూపంగల యీ సమస్యను రాయబారుల స్థాయిలో పరిష్కరించటం సాధ్యంకాదనే అభిప్రాయానికి సమావేశంలో రావటం జరిగిందని సమావేశానికి అధ్యక్షత వహించిన అల్జీరియా రాయబారి విలేకరులకు చెప్పారు.

రేపు ప్రారంభమయ్యే విదేశాంగ మంత్రుల సమావేశం శుక్రవారం వరకు జరుగుతుంది

సోమవారం సమావేశంలో కొత్త సభ్య దేశాలను చేర్చుకోవటంపై విదేశాంగ మంత్రులు నిర్ణయిస్తారు.

తు. 60 వేల ఆహార ధాన్యాల పట్టివేత

నెల్లూరు నిఘాశాఖ దాడులతో

హైదరాబాదు, ఆగస్టు 24

నెల్లూరులోని కిదుకుళ్ళ రైస్‌మిల్లుపై నిఘాశాఖ సిబ్బంది ఈనెల 18వ తేదీన జరిపిన దాడిలో రు 60 వేలు విలువచేసే 555 బస్తాల ధాన్యం, 240 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్నారు పై వరుకు రహస్యంగా అమ్మకానికి ఉద్దేశించబడింది. మిల్లు యజమాని రమణయ్యను అరెస్టుచేసి, నెల్లూరు రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు రిజిష్టరు చేశారు.

నెలూరుకు చెందిన యూంటి స్మగ్లింగు సిబ్బంది మద్రాసు పరిహద్దులలో రు 3600 లు విలువ చేసే మూడు పట్ల ధాన్యం స్వాధీనం చేసుకున్నారు. పై ధాన్యం పుదాయకు దొంగతనంగా తరలించబడుతుండగా స్వాధీనం చేసుకున్నారు.

కాంచీపురంకుచెందిన నిఘాశాఖ సిబ్బంది హైదరాబాదు జిల్లా మన్సూర్ కొలారంలో ఆగస్టు 17 వ తేదీన ఒక రైస్‌మిల్లుపై దాడి జరిపి రు. 36 వేలు విలువచేసే 437.14 క్వింటాళ్ళ ధాన్యం, 48 77 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. నిషేధింపబడిన సమయంలో మిల్లు ఆడుతుండగా యీ దాడిజరిపి పై సరుకు పట్టుకున్నారు. మిల్లు మేనేజరు తులసీరామ్, గుమాస్తా వి. యస్. ప్రభాకరెడ్డిని అరెస్టు చేసి, వారిపై అల్వాల్ పోలీసు స్టేషన్‌లో కేసు రిజిష్టరు చేశారు.

అదే హుజూరాబాద్ సిబ్బంది ఆదీ గ్రామంలో ఆగస్టు 18 వ తేదీన పీపుల్స్‌వాక్ అనే వర్తకుని ఇంటిపై దాడిచేసి, రు.3,360 లు విలువచేసే 18.80 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం చేసుకున్నారు నిందితుని అరెస్టు చేసి, కేసు రిజిష్టరు చేశారు.

కొరంగల్ గ్రామ నిఘాశాఖ సిబ్బంది ఆగస్టు 18వ తేదీన సంగల్‌పల్లి అందాడ అందాసు చెందిన తౌరయ్య యింటిపై దాడిచేసి, రు 3000 విలువచేసే 24 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం చేసుకున్నారు.

శ్రీకాళహస్తిలో

చిత్తూరుజిల్లా నిఘాశాఖ డి యస్ పి నాయకత్వం క్రింద మునవల్లి సి ఐ నారాయణారెడ్డి, సబిన్‌స్పెక్టర్లు కలిసి లోకు వ్యాపారస్తుడు అన్నం రామలింగయ్య చెట్టి ఆహార ధాన్యాలగోదాంపై దాడి జరిపి, 334 బస్తాల ముడి బియ్యం 1674 బస్తాల సూకలు ఆహార ధాన్యాలకంట్రోలు ఉత్తరువుక్రింద స్వాధీనం చేసుకుని, వంటలేటేసి నిముత్తం బి లక్ష్మినరసింహులు చెట్టికి మద్దాడు అనిలువలు స్వాధీనం చేశారు

నిఘాశాఖ యాదవల్లి వెంకటేశ్వర్లుచెట్టి, దీది బామోదరం అండ్ సన్స్ గోదాన్లపై దాడి జరిపి, 291 బస్తాల బియ్యం, 3 బస్తాల సూకలు స్వాధీనం చేసుకున్నారు. పై కంపెనీలో భాగస్వాములైన ముత్యాల చెట్టి, షేక్ సర్దార్ నాహిబులను అరెస్టుచేసి, పిటిషనుపై విడుదల చేశారు

శ్రీ కాళహస్తిలో పోలీసు అధికారులు అహోరాత్రాలు స్మగ్లింగ్ చేస్తున్నందున, లారీయజమాని రమణయ్యను, డ్రైవరు దండపాణిని అరెస్టు చేశారు

శ్రీ కాళహస్తిలో పోలీసు అధికారులు అహోరాత్రాలు స్మగ్లింగ్ చేస్తున్నందున, లారీయజమాని రమణయ్యను, డ్రైవరు దండపాణిని అరెస్టు చేశారు

కృష్ణాజిల్లా చెవుటూరులో

కృష్ణాజిల్లా గుడివాడ నుండి యీనెల 10వ తేదీన 76 బస్తాల బియ్యం లారీలో మైలవరం బ్లాక్‌లోని చెవుటూరుకు దొంగరవాణా చేస్తుండగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పట్టుకున్నారు.

17వ తేదీన ముస్సాబు, పోలీసులువచ్చి మూకారు కాని, దొంగ రవాణా దారులతో లాలూ పీపడి పరుకు విడిచిపెట్టారు అదే పరుకును 18వ తేదీ రాత్రి అక్కడి నుండి దొంగరవాణా చియుబోతూ వుండగా, కమ్యూనిస్టుపార్టీ, యువజన సమాఖ్య కార్యకర్తలు అటకాయించి, మైలవరం యస్. ఐ కి రిపోర్టు చెయ్యగా అర్ధరాత్రి గం. 2.00 లకు పరుకు స్వాధీనం చేసుకున్నారు

'73 లో ఆయుధ వ్యయం రు. 195200 కోట్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 24

1973 లో ప్రపంచ అయుధ వ్యయం 244 బిలియన్ డాలర్లకు (సుమారు రు. 195200 కోట్లు చేరుకుంది.)

ఇందులో 70 శాతాన్ని నాటో అనుబంధ దేశాలు వెచ్చించాయని స్టాక్‌హోంలోని శాంతి పరిశోధన సంస్థ ప్రకటించిన నివేదికలో తెలిపింది

అంటే ఈమొత్తం వర్ధమాన దేశాల (చైనా, క్యూబా, ఉత్తర వియత్నాం, ఉత్తర కొరియాలను మినహాయించి) ఉత్పత్తిలో సగం అన్నమాట.

972 లో దాదాపు 509 బిలియన్ (రు. 407200 కోట్లు) పెచ్చరింపబడింది

ఇలా ఆయుధ పరిశ్రమ వివరీతం కావడంతో ఒనరులపై ఒత్తిడి పెరుగుతుంది. పారిశ్రామిక దేశాలు పర్యవసాన దేశాలకు పంపే ఒనరులకంటే అయుధాలపై వ్యయం 26 రెట్లు ఉంది

అమెరికాలో 4.8 శాతం మూసె, 7.5 శాతం ఇనుము, 8.8 శాతం టిన్, 11 శాతం జింక్, 13.7 శాతం రాగి, 14 శాతం బాక్సైట్ అయుధాల కోసమే వాడుతున్నారు

ప్రపంచంలో మొత్తం ఉత్పత్తి గత 25 - 30 సంవత్సరాల్లో మూడింతలయింది.

జనాభా మూడింట రెండువంతులు పెరిగింది. అన్ని వనరులు చూస్తే శేషం మౌలికావసరాలు తీర్చేందుకు మాత్రం వున్నాయి వాటిని ఖూగోళ మంతటా సమంగా పంచాలి

వనరులను కేవలం కొద్ది మంది గుత్తాధికారం కింద పెట్టుకోవడం దుర్వినియోగం వల్ల ప్రమాదం వస్తుంది అని ఆ నివేదిక పేర్కొంది

ఉత్పత్తి వినిమయాలకు కాలనిసరుకులు దూరం కాకుండా చేస్తే ప్యాక్టరీలు, భూమి, నీరు, గనుల వంటి ఉత్పత్తి సాధనాలపై వివిధ సంస్థల ద్వారా ఉత్పత్తిదార్లు యాజమాన్యం రేపడం కంట్రోలు ఉండాలని ఆ నివేదిక సూచించింది ఆర్థిక అసమానత ఉత్పత్తిని తేవడం ఒక ప్రైవారిటీ దోపుకోకుండా నిరోధించేందుకు వాణిజ్య, ఆర్థిక వస్తువులను కూడా మార్చాలని సూచించింది.

మారిన పరిస్థితుల దృష్ట్యా రాజ్యాంగ పునః పరిశీలన

కేంద్ర మంత్రి చంద్రజిత్ యాదవ్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 22

స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి రోజులను యివ్వటి రోజులకు పోల్చిచూస్తే దేశ పరిస్థితులలో శీఘ్రమైన మార్పు వచ్చిందనీ, కాబట్టి దేశ రాజ్యాంగాన్ని పునఃపరిశీలించాలని కేంద్ర ఉక్కు గనుల మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడు అన్నారు.

పాత సచివాలయంవద్ద 'అత్యవసర పరిస్థితిలో పౌరులపాత్ర' అన్న విషయంపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన ప్రసంగించారు.

జాతీయ పరిపాలనా వ్యవహారాలలో ప్రజలు పాల్గొనేటట్లు చేయడానికి వీలుగా మార్పులు కల్పించడానికి సూచనలు చేయవలసిందిగా మేధావులను ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉదాసీనత పనికిరాదు

రక్షణ ఉత్పత్తుల స్టేట్‌మంత్రి శ్రీ ఆర్. యన్. మీర్దా ప్రసంగిస్తూ దరలకు సంబంధించి ప్రజలు ఉదాసీనంగా వుండకూడదనీ, పంపిణీ యంత్రాంగాన్ని పటుతరం చేయడానికి కృషి చేయాలని అన్నారు

న్యాయశాఖ స్టేట్‌మంత్రి డాక్టరు సరోజినీ నుహిషి ప్రసంగిస్తూ ప్రజలు పూర్తిగా పొదుపు చేయాలనీ, కట్టించి పనిచేసేటట్లు వంటి, చిత్తశుద్ధితో ప్రవర్తించే టట్టువంటి వాతావరణాన్ని కల్పించడంలో సహాయపడాలని అన్నారు

ఈ సదస్సును వీపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధారమణ్ అధ్యక్షత వహించారు.

కేర్ భోజన నిధి దుర్వినియోగంచేసిన హెడ్మాస్టర్ల సస్పెన్షన్

రేపల్లె, ఆగస్టు 24

కేర్ మధ్యాహ్నం భోజనం నిధులను దుర్వినియోగం చేసినందుకు జిలారివారి పాలెం, అక్కివారిపాలెం, స్కూల్ హెడ్మాస్టర్లను సస్పెండ్ చేశారు.

అలాగే పెనుముడి గ్రామంలో అసిస్టెంట్ హెడ్మాస్టరును, పమిడిపర్రులో మరో హెడ్మాస్టరును అలక్ష్యంగా వచ్చినందుకు సస్పెండ్ చేశారు. అలాగే అకౌంటెన్స్ రికార్డులో నూర్పులు చేస్తున్నందుకు కైతేపల్లి హెడ్ మాస్టరును సస్పెండ్ చేశారు.

రేపల్లె ఎంప్లాయీస్ సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు, శ్రీ వి. పూర్ణచంద్రరావు సమితి ప్రాంతంలో స్కూలుకు హాజరుకాని ఉపాధ్యాయులను కనిపెట్టేందుకు విస్తృతంగా పర్యటించి ఈ తనిఖీలను తీసుకున్నారు. ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా క్రమశిక్షణను గట్టిగా పాటించాలని ఆయన ఉపాధ్యాయులకు హెచ్చరించారు.

ఇద్దరు టీచర్లు సస్పెన్షన్

ఖండవల్లి, ఆగస్టు 23

పాఠశాలలను సకాలంలో తెరవనందుకు, మధ్యాహ్నం భోజన పథకంలో అవకతవకలకు పాల్పడినందుకు ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పనిచేసే ఇద్దరు టీచర్లు సస్పెండ్ చేయబడ్డారని బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ తెలియచేశారు.

దక్షిణ మధ్య రైల్వేలో టిక్కెట్ లేని ప్రయాణీకులపట్టివేత

హైదరాబాద్, ఆగస్టు 23

టిక్కెట్టు లేకుండాను, సరైన టిక్కెట్లు లేకుండాను ప్రయాణం చేస్తున్న 13924 మంది ప్రయాణీకులను దక్షిణ మధ్య రైల్వే అధికారులు పట్టుకొన్నారు. అగేజి ఛార్జీలు వెల్లించని పరో 11609 కేసులను కూడా ఎట్టివేసారు.

వారి నుండి రు 3 35 లక్షలు వసూలు చేసినట్లు రైల్వే అధికారులు తెల్పారు.

సర్కార్ ఎక్స్‌ప్రెసలో టిక్కెట్ లేకుండా ఒక ప్రయోజికుణ్ణి ప్రయాణం చేయడానికి అనుమతించిన ఒక టిక్కెట్ ఎగ్జామినర్‌ను సస్పెండ్ చేశారు.

పెద్దాపురంలో దొంగతనాలు

పెద్దాపురం, ఆగస్టు 16

పెద్దాపురంలో దొంగతనాలు జరుగుతూ వున్నవి ఈ నెల 13 రాత్రి, శ్రీ బిళ్ళా అప్పారావుగారి యింటి అరుగుపైవున్న సైకిల్ దొంగిలించారు.

అదేవిధంగా శ్రీ బట్ల అల్లుడుగారి దొడ్డిలోనికి దిగి 400 రూపాయల కరీదు చేయు ఇత్తడి సామాన్లు దొంగిలించుకుపోయి వాకు జాడెవిధంగా పట్టణంలో అనేకచోట్ల దొంగతనాలు జరుగుతున్నవి. పోలీసువారు తగు చర్య తీసుకుని ఈ దొంగతనాలు అరికట్టవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

హరిజనులకు ఇళ్ళస్థలాలు

పిఠాపురం తాలూకా కొండ్రేగుంట గ్రామంలో ఆగస్టు పదహేనవ స్వాతంత్ర్య దినోత్సవం రోజున పెద్దాపురం డివ్యూటీ కలెక్టరు శ్రీ యం శ్రీరామమూర్తి, తహశీల్దారు శ్రీ బి సత్యయ్యగార్లు కొండ్రేగుల గ్రామం వెళ్ళి 30 మంది హరిజనులకు ఇళ్ళస్థలాలకు పట్టాలు అందజేసినారు

జగ్గంపేటలో పున్న బ్రెయిబుల్ అస్తులు కూడా అదేరోజున విజిటు చేసినారు విద్యార్థులకు స్వీట్లు పంపకంచేశారు. (వి. వి.)

కృష్ణాజిల్లా నుండి 250 మంది ప్రతినిధులు

విజయవాడ ఆగస్టు 23

సెప్టెంబరు 3, 4, 5 తేదీలలో హైద్రాబాద్‌లో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య 8 వ మహాసభలను గురించి కృష్ణాజిల్లాలో విస్తృత ప్రచారం సాగుతూంది. దాదాపు 250 మంది ప్రతినిధులను పంపుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి. రాష్ట్ర యువజన సమాఖ్యకు సంబంధించి, అత్యవసర పరిస్థితిని గురించి, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం గురించి జిల్లాలోని వివిధ తాలూకాలలో మీటింగులు ద్వారానూ, మైక్ ద్వారానూ, కరపత్రాల ద్వారానూ, ప్రచారం సాగుతోంది యువజన సమాఖ్య మహాసభల గురించి 10 పైసలు కూపన్లు అమ్ముటంద్వారా విస్తృత ప్రచారము జరుగుతోంది

కృష్ణాజిల్లా ప్రతినిధులకు సూచనలు

విజయవాడనుండి ప్రత్యేక బస్సులు సెప్టెంబర్ 2 వ తేదీ రాత్రి 8 గంటకు బయలుదేరును. ఒక్కొక్క ప్రతినిధికి అన్నపానీయాలు, డెలిగేట్ రుసుము (భోజన, వసతి సౌకర్యములు)లకు గాను 50 రూపాయలు ఖర్చు అవుతుంది. వివిధ తాలూకాల బాధ్యులు యీ నెల 30 వ తేదీ లోగా పైకంతోసహా ప్రతినిధుల లిస్టును జిల్లా కేంద్రానికి అందజేయవలసిందిగా కృష్ణాజిల్లా యువజనసమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పర్వతనేని కిషోర్‌బాబు ఒక ప్రకటనలో కోరారు.

రు 6 లక్షల బంగారం స్వాధీనం

నాగపూర్, ఆగస్టు 24

గత రెండు రోజుల్లో కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు యవట్‌మల్, బులానా జిల్లాల్లో జరిపిన రెండు దాడుల్లో రు 6 లక్షల విలువచేసే 7 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకొన్నారు

శ్రీకాళహస్తిలో టెన్నిస్ పోటీలు

శ్రీ కాళహస్తి, ఆగస్టు 24

శ్రీ కాళహస్తి రివర్సిక్లబ్ ఆధ్వర్యాన ఆగస్టు 7-15 తేదీలలో జరిగిన పెన్నిస్ పోటీల్లో సింగిల్స్ టైటిల్‌ను హైద్రాబాదుకు చెందిన సి. కె భూప

బ్రిటిష్ పత్రికలు భారత్ వ్యతిరేక ప్రచారం

50 మంది కాంగ్రెస్ ఎం.పి.ల బృందము

న్యూఢిల్లీ, ఆగస్టు 23

బ్రిటిష్ వార్తా ప్రచార సాధనాలు పొగిట్టుకున్న పేరుమైన భారత వ్యతిరేక ప్రచారాన్ని 50 మంది కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు నేడిక్కడ ఒక ప్రకటనలో ఖండించారు.

భారత ప్రధాని త్వరలో హత్యచేయబడుతారని, శాస్త్రీజీకి అని పిలవబడే ఒక భారతీయ రచయిత చెప్పిన అంశాన్ని బ్రిటిష్ ఇండిపెండెంట్ టెలివిజన్ ప్రసారం చేయటంతో భారత వ్యతిరేక విద్వేషం, దుష్ప్రచారం పరాకాష్ఠకు చేరుకున్నదని బ్రిటన్‌లో వుంటున్న దేశభక్తిగల భారతీయులమంతా సమాచారం తెలుపుతున్నది ఈ రచయిత కూడా బ్రిటన్‌లోనే వుంటున్నట్లు పేర్కొనబడింది. ప్రజల ముందుకు వచ్చేందుకు కూడా ప్రధాని శ్రీమతి గాంధి భయపడుతున్నారని, స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ప్రధానికి వెయ్యి గజాల దూరంలోకి ఎవరిని రానివ్వలేదని యీ వ్యక్తి అరోపణను టెలివిజన్ ప్రసారం చేసింది అని వార్తా ప్రకటనలో తెలిపారు.

ఇటువంటి ప్రకటనలు చేసేవారిపై తర్వాలు తీసుకోవలసిందిగా వారు డిమాండ్ చేశారు.

పై ప్రకటన చేసిన విశ్వాస ఘాతకుని పాస్‌పోర్టును రద్దుచేయవలసిందిగానూ, శత్రుత్వ ప్రకటనం తర్వాలు తీసుకునేందుకు అతనిని భారత్ కు రప్పించవలసిందిగానూ వారు కోరారు.

బ్రిటిషు ప్రచార సాధనాల ప్రచార ప్రమాదంపై దేశ ప్రజలను హెచ్చరించేందుకే ఈ ఘటనలను ప్రస్తావించినట్లు వారు తెలిపారు.

గందరగోళం, అరాచకాలనుండి విముక్తి కలిగించి ప్రజాస్వామ్యం, సోషలిస్టు పని విధానం అనే పట్టాలపై దేశాన్ని తిరిగి వుంచేందుకు ప్రధాని శ్రీమతి గాంధి నాయకత్వాన కృతనిశ్చయంతో మనం తీసుకుంటున్న చర్యలకు విఘాతం కలిగించటమే ఈ ప్రచార సాధనల కార్యక్రమమని వారు తెలిపారు.

ఈ ప్రకట పైనసంతకాలు చేసినవారిలో శ్రీయుతులు సత్‌పాల్ కపూర్, హెచ్. డి. మాలవీయా, కె. వి. ఉన్ని కృష్ణన్, వాయలార్‌రవి, అర్. శి. మిశ్రా, నాథర్‌కిశోర్ శర్మ, కళిముషణ్, అర్. కె. సిన్హా, యస్. యల్. పాండే, హెచ్.ఆస్టిన్, ఏ. ఎస్. విద్యాలంకర్, శ్రీమతి ముకుల్ బెనర్జి వున్నారు.

బంగ్లాదేశ్‌తోగల సరిహద్దు మూత

పశ్చిమబెంగాల్ ప్రభుత్వం చేత

కలకత్తా, ఆగస్టు 23

బంగ్లాదేశ్‌తో తనకుగల దాదాపు 1300 మైళ్ళ సరిహద్దును పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మూసివేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

ఉన్నతాధికారులసమావేశానంతరం ఈ ప్రతినిధి పత్రికలవారితో మాట్లాడుతూ సరిహద్దు చెక్‌పోస్టులను, ఆదేవిధంగా పిల్బ్ లను పంపుచేయనున్నట్లు చెప్పాడు.

ఉమ్మడి సరిహద్దును బంగ్లాదేశ్ ప్రభుత్వం ముందుకముందే మూసివేసిన విషయాన్ని ఆ ప్రతినిధి ప్రస్తావించాడు.

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ప్రకటన

లండన్, ఆగస్టు 23

తమ దేశంలో గత వారంలో జరిగిన సైనిక కుట్ర అనంతరం ప్రజా జీవనం మామూలు స్థాయికి తిరిగి వచ్చిందని బంగ్లాదేశ్ నూతన విదేశాంగమంత్రి అబూసయ్యద్ చౌదరి నేడిక్కడ ప్రకటించారు

లిమాలో జరుగనున్న అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు వెళుతూ యిక్కడి విమానాశ్రయంలో పత్రికలవారికి పై విషయం తెలిపారు.

"పౌర ప్రభుత్వానికి సుస్థిరత నీయటంలో సైన్యం సహకారంగా వున్నదని నేను హామీ యివ్వగలను" అని ఆయన అన్నారు.

సైనిక కుట్రవల్ల బంగ్లాదేశ్ అలీన విదేశాంగ విధానం మారబోదని చెప్పారు.

"ప్రజాస్వామ్యంలో బంగ్లాదేశ్ అధ్యక్షుడు కొందరి ముష్టికి అహమ్మదీకరణ పూర్తి విశ్వాసముంది దేశంలో ప్రజాస్వామ్య జీవనాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరుకుంటున్నారు" అని ఆయనన్నారు

మాదేశ ప్రజల సంక్షేమమే మా ప్రధాన బాధ్యత అన్నారు.

విదేశీ విశేషకులను తిరిగి ఆహ్వానిస్తామని, అయితే ఎప్పుడు ఈకార్య తీసుకునేది తాను చెప్పజాలనని ఆయన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మాజీ అధ్యక్షులు ముజిబుర్ రెహ్మాన్ కి సంబంధించిన కేసులు తనవద్ద లేవన్నారు

విజయవాడలో తగ్గి పెరుగుతున్న సరులు

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఆగస్టు 23

విజయవాడలో నిత్యవసరవస్తువుల ధరలు జూన్ 23 నాటి స్థాయిలో వున్నాయి.

జూన్ 23 నాటి ధరలతో పోల్చితే ఒక్క బియ్యం ధరలు మాత్రమే తక్కువగా వున్నాయి. గత నెల రోజులుగా మహారి బియ్యం ధర కిలో 230 పైసలు, 240 పైసలు వుంటున్నవి. అక్కడక్కడ ధర కిలో రెండు రూపాయలు, 190 పైసలు వుంటున్నది.

వేరుశనగ నూనె జూన్ మాసాంతంలో కిలో 8 రూపాయలు, జులై 14 న 780 పైసలు వుండగా నేడు 830 పైసలు వున్నది.

మినపప్పు ధర జూన్ మాసాంతంలో కిలో 270 పైసలు వుండగా జులై 14 న మూడు రూపాయలు, నేడు 310 పైసలు వున్నది.

కందిపప్పు ధర జూన్ మాసాంతంలో 260 పైసలు వుండగా, జులై 14 న 250 పైసలు, నేడు 260 పైసలు వున్నది. శనగ పప్పు ధర జూన్ మాసాంతంలో కిలో 280 పైసలుండగా జులై 14 న 260 పైసలకు తగ్గి నేడు 280 పైసలు వున్నది.

ఎండుదార మిర్చి ఒక మార్కెట్‌లో జులై 14 న కిలో 410 పైసలకు లభించగా నేడు 470 పైసలకు వర్తకులు అమ్ముతున్నారు

బెల్లం ధర విజయవాడలో పెరిగింది

షాపుల ముందుగల క్యూలపై గత నెల రోజులుగా కిలోకు పైసలు చొప్పున క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి

పశ్చిమ జర్మనీలో చావన చర్చలు

ఫ్రాంక్‌ఫర్ట్, ఆగస్టు 24

అంతర్జాతీయ యూరో రూపాయ ద్రవ్య వస్తువులు చర్చలలో సంపూర్ణ పైఖరికాక సహకారం పైఖరి అనుసరించాలని భారత్ కోరుకుంటుందని విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చావన్ అన్నారు.

పశ్చిమ జర్మనీ విదేశాంగమంత్రి హెర్మన్ పడిత్రిచ్‌తో చర్చల సందర్భంగా శ్రీ చావన్ యీ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అంతర్జాతీయ ఆర్థిక ద్రవ్యసంస్కరణలను ఉద్దేశించి రానున్న లూసాకా సదస్సు అసెంబ్లీ ప్రత్యేక సమావేశంపై వారిద్దరి మధ్య రెండుగంటలపాటు చర్చలు కేంద్రీకరించబడ్డాయని ఎత్తిచూపు జర్మనీ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

"మావో సిద్ధాంతాలను కమ్యూనిస్టులంతా తిప్పికొట్టాలి"

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ పత్రిక "కమ్యూనిస్టు"లో విజ్ఞప్తి

మాస్కో, ఆగస్టు 23

నిజమైన కమ్యూనిస్టు అందరూ మావో యిజాన్ని ఓడించి, తిప్పికొట్టాలనీ, మావో సేతుంగ్ సిద్ధాంతాలపట్ల ఎవరైనా ఉదాసీన వైఖరితో వ్యవహరిస్తే, అట్టివారు లైనా అనుసరించే సోషలిస్టు వ్యతిరేక లక్ష్యాలను తొడ్డుదిన్నట్లే కాగలదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నడు విడుదలచేసిన వ్యాసంలో విజ్ఞప్తి చేసింది

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ వ్యవస్థాపక కమ్యూనిస్టులో నేడు 15 వేలపదాలతో చైనాసరించి వివరిస్తూ అన్ని కమ్యూనిస్టు దేశాలకు, పెట్టుబడిదారీ దేశాలకు మావోయిజం ప్రమాదకరమైనదని తెలియజేసింది.

ఎవరి పేరూ పెట్టకుండా ప్రచురించబడిన ఆ వ్యాసంలో, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అగ్రస్థానంలో ఏ విధంగా అలోచిస్తూన్నదీ ప్రతిపాదిస్తాంది. దీని ఎర్రజెండా నానాటికీ పెకింగ్ అనుసరిస్తున్న సమకాలీన రాజకీయాలలోనిప్రతి అంశాన్నీ అగ్నిమాపకీయాలో అది కొనసాగిస్తున్న కార్యకలాపాలు, అంతర్జాతీయ వేదికతో జరుపుతున్న కార్యకలాపాలను అధికార సోవియట్ పత్రికలు తీవ్రంగా విమర్శించాయి.

ఇటీవలి పరిస్థితుల్లో మార్క్సిస్టు లెనినిస్టులు సిద్ధాంతపరంగాను, అవరణ పూర్వకమైన కార్యకలాపాల్లోను మార్క్సిస్టు వ్యతిరేక మావోయిస్టు సిద్ధాంతాలను, రాజకీయాలను తిప్పికొట్టాలి. లెనినిస్టు వ్యతిరేక ఉద్యమం, యావత్తు సమకాలీన విప్లవోద్యమానికి వ్యతిరేకమైనదనీ కమ్యూనిస్టు పత్రికలలో ప్రచురించబడిన వ్యాసం ప్రకటించింది

కమ్యూనిస్టు పత్రికలలోని ఆ వ్యాసాన్ని సంగ్రహరూపంలో టాస్ వార్తాసంస్థ అందచేసింది.

మావోయిజం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి మాత్రమే కాకుండా, ప్రపంచ శాంతికి వివిధ సిద్ధాంతాలను అనుసరించే దేశాలకు కూడా ప్రమాదకరమని ఆ వ్యాసం తెలిపింది.

అదనపు కరువుభత్యం

మరి కొన్ని వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 24

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ప్రభుత్వ, ఉద్యోగి ప్రతినిధుల మధ్య జరిగిన అనంతరం కేంద్రం నేడు అదనపు కరువుభత్యం చెల్లింపుపై నిర్ణయం తీసుకున్నది. ఈ సమావేశానికి సిబ్బంది తరపున శ్రీయుతులు ఎన్. ఎస్. బెనర్జీ, ఎస్ కె ఖాన్, జె పి చౌబే, చౌదరి రఘువీర్‌సింగ్, ఓ పి గుప్తా, అర్. ఎల్ వర్మకీ, అర్. ఎన్. శర్మ, ప్రియగుప్తాలు హాజరయ్యారు. (ఈ వార్త కిన్న కొంతమేరకు యిచ్చాం. సం॥)

రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, కార్మిక మంత్రి శ్రీ కె వి రఘుమాచారెడ్డి, రక్షణోత్పత్తిశాఖ స్టేట్ మంత్రి రామనివాస్ మీర్దా, కమ్యూనికేషన్లశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జగన్నాథ పహాడియాలు హాజరయ్యారు

చర్చల అనంతరం ప్రభుత్వ పత్రికా ప్రకటనలో యిలా తెలిపారు.

ఉద్యోగ ప్రతినిధులతో చర్చలు జరిపిన అనంతరం ప్రభుత్వం, యీ క్రింది విధంగా నిర్ణయించింది

ఎనిమిదవ దరల సగటు సూచి 272 పాయింట్లకు మించి అదనపు కరువుభత్యం కూడా కేటాయించబడింది.

మూడవ వేతన కమిషన్ సిఫారసు ప్రకారం ఎనిమిదవ దరల సూచి 312 పాయింట్ల వరకు మాత్రమే అదనపు కరువుభత్యం అనుమతించబడుతుంది

ఈ విధంగా అనుమతించబడిన అదనపు కరువుభత్యంలో 50 శాతం మొత్తాన్ని నిర్బంధ పొదుపు పద్ధతి మీరకు ప్రభుత్వం అట్టిపెట్టుకుంటుంది.

అదనపు కరువుభత్యంలో సగం నిర్బంధ డిపాజిట్ క్రింద మినహాయించుకోగా మిగిలినసగం మొత్తాన్ని ప్రావిడెంటు ఫండుగా జమకట్టుకుంటారు

ఇలా ప్రత్యేక ప్రావిడెంట్ ఫండ్‌గా జమ కట్టబడిన మొత్తాన్ని 1977 మార్చి అనంతరం తిరిగి పొందడానికి వీలులేదు ఈ అంశంమినహా మిగతా అన్ని విషయాల్లోనూ ఈ మొత్తాన్ని మామూలు పి ఎఫ్ మొత్తాల్లో విలీనం చేస్తారు ఈ మొత్తానికి కూడ మామూలు పి ఎఫ్ నియమ నిబంధనలే వర్తిస్తాయి

1974 డిసెంబరు వరకు తమకు వాటాలసిన బకాయి మొత్తాలను ఉద్యోగులు కావాలనుకుంటే తిరిగి పొందవచ్చు. అయితే వాటిని ప్రావిడెంటు ఫండుగాను వుంచి నిర్వహణలోనిదిగా ప్రభుత్వం పుస్కోగులను నిజ్ఞప్తి చేస్తున్నది వారదుకుంటుకుంటే ఆ మొత్తాలను మామూలు పి ఎఫ్ మొత్తాల్లో విలీనం చేస్తారు

ప్రభుత్వ "నిర్ణయాలు" కేంద్రోద్యోగి ప్రతినిధులకు "అమోదయోగ్యంగా" వున్నాయని ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రతినిధి తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయాలవల్ల రు. 235 కోట్లు అదనంగా ఖర్చవుతుందన్నాడు.

నూతన కరువుభత్యాలు ఇలాఉంటాయి. రు 196 మూల వేతనంతో రు. 70-60 కరువుభత్యం పొందుతున్న వ్యూనికు ఇక మీదట రు. 105-60 కరువుభత్యం చెల్లిస్తారు.

రు. 260 మూలవేతనంతో రు. 93-60 కరువుభత్యం పొందుతున్న ఎల్ డి. సి ఇకమీదట రు. 139-10 కరువుభత్యం పొందుతారు.

రు 330 మూల వేతనంతో రు. 108 కరువుభత్యం పొందే యు. డి సి కి ఇక మీదట రు. 158 కరువుభత్యం ఇస్తారు.

రు. 800 లేదా అంతకు మించి నెలసరి వేతనం పొందే ఉద్యోగులకు రు. 100 అదనపు కరువుభత్యం వస్తుంది.

బెనర్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ప్రస్తుతంవున్న 272 పాయింట్ల సూత్రాన్ని కొనాడడానికి కొంత అభివృద్ధి పొందడానికి ప్రభుత్వం చేసిన కృషిని తాను గుర్తించానని అఖిల భారత రక్షణ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్.ఎన్. బెనర్జీ (ఎం పి.) నేడొక ప్రకటనలో పేర్కొన్నారని పి. టి. ఐ. విలేకరి తెలిపారు.

"ఉభయపక్షాలకూ ఆమోదయోగ్యమైన సూత్రాన్ని రూపొందించవలసిందిగా తాము చేసిన విజ్ఞప్తి" అంతమైందన్నారు.

షరతులతో ఇజ్రాయిల్ ఆమోదం

టెల్‌అవీవ్, ఆగస్టు 23

ప్రస్తుతంవున్న కాలానంతరం 8 నుంచి 10 కిలోమీటర్ల మేరకు ఈజిప్టు ముందుకు రాడానికి ఇజ్రాయిల్ ఆమోదించింది.

ప్రస్తుతం చర్చలు జరుగుతున్న తాత్కాలిక సీనాయ్ ఒప్పందంలో భాగంగా తమ ప్రభుత్వం అందుకు అంగీకరించిందని ఇజ్రాయిల్ రేడియో తెలిపింది.

సూయజ్‌కు తూర్పుతీరాన ప్రస్తుతం వున్న పైనిక సిబ్బందిని ఈజిప్టు వెంట రాడదన్న షరతుపై ఇజ్రాయిల్ పైవిధంగా అమోదించింది.

సూయజ్ తూర్పుతీరాన ఈ జిప్టు కు చెందిన 7000 మంది పైనికులు, 36 టాంకులు, 36 పిరంగులు వున్నాయని ఇజ్రాయిల్ రేడియో తెలిపింది

ఇజ్రాయిల్ పినక్కు ఉపసంహరించుకుంటే రక్షణరేఖ పొడవు ఎక్కువవుతుంది. కాబట్టి తమ పైనిక బలగాలను పెంచడం అవసరమని ఈజిప్టు జతపరిచిందని ఇజ్రాయిల్ రేడియో తెలిపింది.

సినాయ్ ఎడారిలోని పైనికీకరణపై భవిష్యత్ శాంతి అవకాశాలు వుంటాయని రేడియో తెలిపింది

జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు

శ్రీ రంగారెడ్డి హామీ

విజయవాడ, ఆగస్టు 23

జర్నలిస్టులకు యిళ్ళస్థలాలు లభించేలా తగు చర్యలు తీసుకొనగలనని రాష్ట్ర ఆర్థికశాఖ, సమాచారశాఖ మంత్రి శ్రీ వీడల రంగారెడ్డి నేడిక్కడ హామీ యిచ్చారు

స్థానిక జర్నలిస్టులందరికీ ఒకేచోట యిళ్ళస్థలాలు లభించేలా చూడగలనన్నారు. కృష్ణా జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప్రెస్‌క్లబ్, విజయవాడజర్నలిస్టులకోఆపరేటివ్ సొసైటీ ప్రతినిధులు శ్రీ రంగారెడ్డి ని కలుసుకొని ఆయనకు మెమొరాండాలను సమర్పించారు

ప్రెస్‌క్లబ్ భవన అభివృద్ధికి ఆర్థిక సహకారం యివ్వనలనని హామీయిచ్చారు

శ్రీ రంగారెడ్డి నేడు హైదరాబాద్ నుండి యిక్కడకు వచ్చారు శ్రీయుత కనకారావు శ్రీ పుచ్చలపాక శ్రీరాములు ప్రభృతులు ఆయనకు స్వాగతం చెప్పారు

(వి. వి.)

న్యూఢిల్లీ, ఆగస్టు 23

పూర్తిబోర్డును ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం త్వరలో ఒక ప్రకటన చేయగలదని రాజ్యసభ డిప్యూటిమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ నేడిక్కడ పత్రికలవారికి తెలియచేశారు

విశాఖ రేవులో పనిలేనిస్థితి

నౌకల మళ్ళింపుపై కేంద్రానికి పోర్టుట్రస్టు అధికార్ల విజ్ఞప్తి

విశాఖపట్నం, ఆగస్టు 2"

దేశంలో ఇతర రేవుల్లో ఆహార ధాన్యాలను, ఎరువులను దింపడానికై వెళ్ళే నౌకలను విశాఖపట్నం రేవుకు మళ్ళించాల్సిందిగా విశాఖపట్నం పోర్టుట్రస్టు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖను కోరింది.

పెద్దలు కొరకు ఇతర రేవుల్లో వేచివుంటున్న నౌకలు విశాఖపట్నం వచ్చి ఇక్కడున్న సరుకు పూర్తి అలను వినియోగించుకోవచ్చునని మంత్రిత్వశాఖకు, ఆహారసంస్థకు తెలియచేసింది

విశాఖపట్నం రేవులో పెద్దలు పెద్దలు, పరికరాలు, కార్మికులకు దాదాపుపనిలేకుండా వుందని తెలియవచ్చింది.

క్రితంనెలలో 4.7 లక్షల టన్నుల ముడి

పట్టణ యువజన సమాఖ్య కార్యవర్గ సమావేశం

విజయవాడ, ఆగస్టు 22

విజయవాడ పట్టణ యువజన సమాఖ్య కార్యవర్గ సమావేశం నిన్న శ్రీ షేక్ నాజర్‌జీ అధ్యక్షతన పామిదిక్ భవన్‌లో జరిగింది.

రాష్ట్ర యువజన మహాసభల్లో 50 మంది ప్రతినిధులు, 30 మంది సౌహార్ద ప్రతినిధులు వాల్గొనాలని కార్యవర్గం నిర్ణయించింది.

21 సూత్రాల అర్థిక కార్యక్రమాన్ని ప్రజలలోకి తీసుకు వెళ్ళేందుకు గ్రూపు మీటింగులు, దళప్రచారాలు, 10 పైనల బృందాలు అమ్మడం ద్వారా అన్ని వార్డుల్లో ప్రచారం కొనసాగించాలని నిర్ణయించింది.

యీ నెల 2 వతేదీ పుదయం 9 గంటలకు లెనిన్ భవన్‌లో జరిగే పట్టణ యువజన సమాఖ్య జనరల్‌బాడీ సమావేశంలో యువకులంతా వాల్గొనాలని అన్ని శాఖలకు విజ్ఞప్తి చేసింది.

పోరంబోకు స్థలాలలో నివసించే పేద ప్రజలందరికీ యిళ్ళస్థలాలకు పట్టాలివ్వాలని కార్యవర్గం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది

ఆర్. టి సి సిబ్బంది సర్వసభ్య సమావేశం

తాడేపల్లిగూడెంలో

తాడేపల్లిగూడెం, ఆగస్టు 22

నిన్న సాయంత్రం 5 గంటలకు ఎ. పి. యస్. ఆర్ టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో కార్యదర్శి శ్రీ పేరిబత్ల కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది.

సభలో డిపో సమస్యల గురించి ప్రసంగించారు. ముందుగా బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి షేక్ ముజిబుర్ రహ్మాన్ హత్యపట్ల తీవ్రమైన ఖండన ప్రకటించారు. యూనియన్ పాలనా, ఆదేశ ఎన్నికలపై రాష్ట్ర అర్థ నైజింగ్ కార్యదర్శి శ్రీ వాళిశెట్టి వెంకటేశ్వరరావు ప్రసంగించారు. డిపో సమస్యలపై గుంటూరు కార్యదర్శి శ్రీ వి ఉమామహేశ్వరరావు ప్రసంగించారు.

అనంతరం ప్రస్తుత పరిస్థితి ప్రధాన ప్రకటించిన 20 అంశాల కార్యక్రమంపై శ్రీ కె వి రమణరావు ప్రసంగించారు. ప్రధాని అర్థికసూత్రాలను తమ సమ్మతిని సభ ప్రకటించింది.

అర్థనైజరు యస్. నాగన్న వందన సమర్పణతో సభ ముగిసింది.

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ జోస్యం

వాషింగ్‌టన్, ఆగస్టు 24

1975 ద్వితీయార్థం ప్రారంభంలో పారిశ్రామిక దేశాలలో అర్థిక వెల్లువ రావచ్చునని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నేడు జోస్యం చెబుతూ, అభివృద్ధి చేసుకొని దేశాలకు రాయితీ పద్ధతిపై గణనీయంగా పెట్టుబడి లేక గ్రాంటు రూపంలో సహాయాన్ని, వారి వాణిజ్యంలో ఏర్పడుతున్న కొరతను పూడ్చుకోడానికి సహాయం చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

ద్రవ్యనిధి సంస్థ వార్షిక నివేదిక నేడు ప్రచురించబడింది. ద్రవ్యనిధి సంస్థ సభ్య దేశాల అర్థిక మంత్రులు వార్షిక సభలు మరొక వారం రోజులలో హాజరవుతారనగా అనివేదిక ముందుగానే ప్రచురించబడింది. కమ్యూనిస్టేతర ప్రపంచంలో, ఉత్పత్తి, దరల పైఖరులు ఎంత అధాన్నంగా వున్నదీ ఆ నివేదికలో తెలియజేసింది. మొత్తం జాతీయ ఉత్పత్తులను ప్రాతిపదికగా తీసుకొని, 1974 లో ప్రపంచ ఉత్పత్తి ఒక్కశాతం మాత్రమే పెరిగిందని, గత రెండు దశాబ్దాలలో యింత అతి స్వల్ప ఉత్పత్తి జరగలేదనీ, తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో ఉత్పత్తి అభివృద్ధి, పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాలలో సున్న శాతం మాత్రమే వుండగా, 6.4 శాతం వుంది.

1974 లో ప్రపంచవాణిజ్యం 6 శాతం మాత్రమే అభివృద్ధి కాగా, 1973 లో 13 శాతం వుంది.

యుద్ధానంతరం ఏర్పడిన అత్యంత తీవ్రమైన అర్థికసంక్షోభాన్నుంచి పారిశ్రామికదేశాలు బయటపడేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తూండగా, ద్రవ్యోల్బణ మన సమస్యాన్ని మేల్కొలిపే విధానాలను చేపట్టరాదని అనివేదిక హెచ్చరించింది. జాతీయ వేదికల్లో సడలింపుతో కూడిన పైఖరి చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేసింది

మాతా శిశు ఆరోగ్య కేంద్ర భవన ప్రారంభోత్సవం

దిరుసుమర్రు గ్రామంలో

విస్సాకోడేరు, ఆగస్టు 20

భీమవరం తాలూకా విస్సాకోడేరు పంచాయితీ సమితికిచెందిన దిరుసుమర్రు గ్రామంలో మాతా శిశు ఆరోగ్య ఉపకేంద్ర నూతన భవనానికి సమితి అధ్యక్షులు శ్రీ వై. వెంకట్రామరాజు ఈనెల 17 న ప్రారంభోత్సవం చేశారు. ప్రభుత్వ విభాగమునకు, వ్యాధి నిరోధక కార్యక్రమమునకు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. వి. వి. జె. సోమయాజులు ప్రారంభోత్సవం చేశారు.

ఈ భవనములు రు. 40 వేల అప్పుతో తమ సొంత స్థలములో నిర్మించి శ్రీ అల్లూరి వెంకటపతిరాజు ఆయన భార్య శ్రీమతి బంగారమ్మ ప్రభుత్వమునకు ఉచితంగా స్వాధీనపరిచారు. వీరి ఛాయాచిత్రపటమును కూడా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. వి. వి. జె. సోమయాజులు ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వి. వి. జె. సోమయాజులు భవన దాతల ఔదార్యాన్ని ప్రశంసించారు.

సమితి అధ్యక్షులు శ్రీ వై. వెంకట్రామరాజు, వి. డి. ఓ. శ్రీ నరసింహారావు పై సభలో ప్రసంగించారు.

భవనదాత శ్రీ అల్లూరి వెంకటపతిరాజు తాను ప్రభుత్వానికి రెండు ఎకరాలను కూడా దానము చేయగలను అనిఅన్నారు.

కొత్తపేటవాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డా॥ డి. రామకృష్ణారావు నివేదికను చదివారు. ప్రాథమిక కేంద్ర రుబుంధ నియంత్రణ అధికారి డా. యస్. ఆర్. అప్పారావు నాయుడు వందన సమర్పణ గావించారు.

తరువాత 200 మంది పిల్లలకు పోలియో ఫురియ ట్రిపిల్ ఎంటిజన్ ఇంజక్షనులు ఇవ్వబడినవి.

డా॥ టి. కృష్ణమూర్తి, డా॥ వెంకటేశ్వరరాజు, నర్సు యు డా॥ యస్. రామమోహనరావు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 24

హైదరాబాదు సిటీ మండలానికి చెందిన నిజామాబాదు నివాసి, విద్యానగర్ సూపర్ బజారు ఇన్‌ఛార్జి శ్రీమతి మల్లి కాజహాన్‌ను అరెస్టు చేశారు. అ సూపర్ బజార్ కిక్కడలో అహార ధాన్యాల లెక్కలు క్రమబద్ధంగా లేనందున ఇటీవలఅమెమఅరెస్టుచేయడం జరిగింది.అగస్టు 11 వ తేదీనఅమె జుడిషియల్ కస్టడీకి పంపబడిందట్టారు.

బీహార్‌లో వరదల ఉధృతి

పాట్నా, ఆగస్టు 23

బీహార్‌లో 30 లక్షల మంది ప్రజలు వరదల ఉధృతికి గురయ్యారు.

అన్ని నదులు ఉధృతంగా పొంగుతున్నాయని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీతా రాంకేసరి తెలిపారు

సోనే నదీజలాలు అర్రా, దానాపూర్ పట్టణాల్లోకి ప్రవేశించినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

దీనా నుంచి పశ్చిమ పాట్నాదాకా మొత్తం ప్రాంతం జలమయమై పోయిందని ఆ ప్రాంతంలో సమానంగా వర్షంపడిన శ్రీ నీతారాం కేసరి తెలిపారు

ఇటీవల కాలంలో ఎప్పుడూ పోటెత్తని యంత ఉధృతంగా ఉప్పొంగలేదని పాట్నా డివిజన్ కమిషనర్ ప్రకటించారు.

రు. 2 కోట్లు కేటాయింపు

వరదప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలకు బీహార్ ప్రభుత్వం రు. 2 కోట్లు మంజూరు చేసింది.

వరదప్రాంతాల్లో ఎరువులు, విత్తనాలు, తెగుళ్ళమందుల పంపిణీకిగాను మరో రు. 6 కోట్లు మంజూరు చేసింది

పై రెండుకోట్ల మొత్తాన్ని ఇళ్ళ నిర్మాణానికి, భోజన సదుపాయాలకు వినియోగిస్తారు

ఒరిస్సాలో

ఒరిస్సాలో వరదల మూలంగా ఇప్పటికి 18 మంది మరణించారు

రాష్ట్రవ్యాప్తంగా మరో 33 మంది జాడ కనిపించడంలేదు,

సైకిల్‌తో లారీ ఢీ

కర్నూలు, ఆగస్టు 23

ఇక్కడకు 5 కిలో మీటర్ల దూరంలో మాలిదాలవాడు గ్రామంలో సైకిల్‌మీద పోతున్న ఒక వ్యక్తిని నేడు ఒక లారీ ఢీకొనడంచేత ఆ వ్యక్తి మృతిచెందాడు. లారీడ్రైవరును పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారు.

కదిరిలో డిగ్రీ కాలేజికి ప్రభుత్వం అనుమతి

హైదరాబాద్, ఆగస్టు 24

అనంతపురంజిల్లా కదిరిలో డిగ్రీ కాలేజి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది

ఈ కాలేజి స్థాపనకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన స్థానికదాత పేరి శ్రీ కాయి సూర్యనారాయణ ప్రభుత్వ అర్ట్సు అండ్ సైన్సు కాలేజి ని ఏర్పాటు చేయడం జరుగుతుందని శాసనసభ ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ ఎ. వీరన్న నేడిక్కడ తెలియచేశారు

ఈ కాలేజిని తాత్కాలికంగా జూనియర్ కాలేజి ఆవరణలో ప్రారంభిస్తారు.

సంఘబహిష్కరణ వేదించిన పెద్దలపై చర్య తీసుకోవాలి

మచిలీపట్నం, ఆగస్టు 24

"కుల పంచాయతీ"కి హోదాలేదన్న కారణంపై సంఘ బహిష్కరణను విధించిన "పెద్దలపై" చర్యలు తీసుకుని, తనకు రక్షణ కల్పించాలని బందరు తాలూకా మాట్లాం గ్రామానికి చెందిన శ్రీ రేవు శ్రీరామమూర్తి పోలీసు అధికారులకు విజ్ఞప్తి సమర్పించిన విజ్ఞప్తిలో కోరారు.

శ్రీ రామమూర్తి అనే వ్యక్తికి మరికొత్తో ప్రొనోటు కేసు వివాదం వున్నది ఈ కేసు పరిష్కారానికి గత నెల 21 వ తేదీన కుల పెద్దలు పంచాయితీని ఏర్పాటు చేశారు.

ఈ పంచాయతికి కోర్టు కేసు వున్నందున శ్రీరామమూర్తి హాజరు కాలేదు. దానిపై కుల పెద్దలు శ్రీరామమూర్తి కుటుంబంపై సంఘ బహిష్కరణను విధించారు. అతని కుటుంబంతో మాట్లాడరాదని చెరువులో మంచినీళ్ళు తీసుకోరాదని, కొల్లేరు చేపలు పట్టరాదని అ క్షలు విధించటం జరిగింది ఈ ఆంక్షలు తొలగించాలంటే జరిమానా విధిస్తామని కూడా కులపెద్దలు చెప్పారు.

ఈ తీర్పు చెప్పిన తర్వాత శ్రీరామమూర్తి బల్లితో మాట్లాడిందనే అరోపణపై పెంకట సర్వమ్మ అనే అమెకు రు 50ల జరిమానా విధించి కులపెద్దలు వసూలు చేశారు.

సంఘ బహిష్కరణను ప్రకటించి మానసికంగానూ, శారీరకంగానూ బాధించిన కుల పెద్దలపై చర్య తీసుకుని అక్రమ, ప్రాణ రక్షణ కల్పించాలని శ్రీరామమూర్తి పోలీసు అధికారులకు సమర్పించిన విజ్ఞప్తి పత్ర

భారత తంతి - తపాల శాఖ

పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రసర్కిల్, హైదరాబాదు-500001 వారి కార్యాలయం

ఈ క్రిందివిధంగా సైమ్‌స్కేలుక్లర్కులు, మరియు సార్టర్లు కావలెను.

డివిజన్ పేరు	రిజర్వు కానివి	షె. కు.	షె. తా.	మాజీ సైనికులు	అన్‌రిజర్వుడు కోటాలో గడచిన సెలక్షన్‌లో చివరి అభ్యర్థి పొందిన మార్కుల శాతం
I సైమ్‌స్కేలు క్లర్కులు (పోస్టల్)					
అదిలాబాద్	2	1	—	1	80.30
హిందుపూర్	3	—	—	—	81.00
కరీంనగర్	3	—	—	1	81.43
ఖమ్మం	4	1	1	—	79.14
మహబూబ్‌నగర్	3	—	—	1	82.80
కర్నూలు	2	1	1	1	80 00
నల్లగొండ	3	2	1	1	79.70
నిజామాబాద్	7	2	1	1	82.86
నెల్లూరు	5	1	—	—	81.80
శ్రీకాకుళం	—	1	—	—	—
విజయనగరం	1	—	—	—	—
విశాఖపట్నం	2	2	—	1	81,00
విజయవాడ	7	2	1	1	—
II ఆర్. యం. యస్. సార్టర్లు					
ఎజ్జిక్యూటివ్, గుంతకల్ హెడ్ పై డి.యస్.టి.జి.	3	1	—	—	82 40
డివిజన్, హైదరాబాద్ 'బి' డివిజన్	3	1	1	1	84 83
హైదరాబాద్	4	—	1	—	86.71
'ఎ' డివిజన్ విశాఖపట్నం	2	—	—	—	80.83
'వై' డివిజన్ విజయవాడ	1	1	—	1	81 60
II. రిటర్న్డ్ లెటర్ ఆఫీస్					
ఆర్ యస్. ఒ. హైదరాబాద్	—	1	1	—	—

నోట్: ఖాళీలు మార్పు ఉండవచ్చు.

జీతం; రు. 260-8-300-ఇబి-8-340-10-360-12-420-ఇబి-12-480 మరియు, అనుమతించబడే సాధారణ అలవెన్సులు.

వయస్సు: తే. 1-7-1975 వ తేదీనాటికి 18-25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. గరిష్ట వయోపరిమితి (i) షెడ్యూలు కులము / షెడ్యూలు జాతులకు 5 సంవత్సరాలు. (ii) మాజీ సైనికులు, తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన శరణార్థులకు, బర్మా, సిలోన్ కాందిశీకులు, గోవా, దామన్, దయ్యూవానులకు, కీన్యా, ఉగాండా, టాంజానియా రివల్లీకలు మొదలగువాటినుండి వలస వచ్చినవారికి అనులలో ఉన్న నిబంధనలు సడలించబడును.

కనీస విద్యార్హతలు: మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులు కావాలి లేదా యూనివర్శిటీ లేక బోర్డుచే సమానంగా గుర్తించబడిన పరీక్ష.

శెలక్షన్: సై పరీక్షలో పొందిన మార్కులు ఆధారంగా, హెచ్చు విద్యార్హతలకు బోనస్ మార్కులు కలుపబడును. అభ్యర్థి ఎక్కువ విద్యార్హతలను కలిగిఉన్నట్లయితే ప్రతి పరీక్షలో వచ్చిన మార్కులను పియుసి/ఇంటర్‌మీడియెట్/ 3 సంవత్సరాల డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరం పరీక్ష యూనివర్శిటీ లేక బోర్డుచే నిర్వహించబడినట్లయితే ప్రొవిజనల్ సర్టిఫికేటు అటెస్ట్ చేయించి దాఖలు చేయాలి.

శిక్షణాకాలం: 3 నెలలు ఈ కాలంలో నెలకు రు. 80/-లు స్టయిపండు యివ్వబడుతుంది. మొదటి బ్యాచి ఆర్. యం. యస్. సార్టర్లకు నవంబరు 75/ ఫిబ్రవరి 76 మరియు పోస్టల్ క్లర్కులకు డిసెంబరు 75/ మార్చి 76 లలో పిలవవచ్చును దరఖాస్తులు సాదా కాగితం మీద ఈ క్రింది చిరునామాలో పోస్ట్ మాస్టర్ జనరల్, ఆంధ్ర సర్కిల్ (రిక్రూట్‌మెంట్ సెక్షన్) హైదరాబాదు-500001 వారికి 10-9-1975 నాటికి చేరునట్లు పంపాలి.

(1) పూర్తిపేరు (2) పూర్తి చిరునామా, (3) పుట్టిన తేదీ క్రిస్టియన్ సంవత్సరంలో మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష సర్టిఫికేటులో తెలియజేయబడినది (4) షెడ్యూలు కులము లేక షెడ్యూలు జాతి అభ్యర్థి అయినట్లయితే (ఎ) కులము, మతము (షెడ్యూలు కులములకు మాత్రం) పేరు (బి) జాతి పేరు (షెడ్యూలు జాతికి మాత్రమే) (5) మాజీ సైనికులు అయినట్లయితే డిస్ చార్జి సర్టిఫికెట్‌తోసహా వివరములుగల సర్టిఫికెట్ కాపీలు అటెస్ట్ చేయించి జతపరచి పంపాలి (6) విద్యార్హతలు మెట్రిక్యులేషన్ లేక సమానమయిన పరీక్షతో ప్రారంభమయిన పరీక్షపేరు, తీసుకున్న సబ్జెక్టులు, ఒక్కొక్క సబ్జెక్టులో వచ్చిన మార్కులు, మొత్తం మార్కులు, మొత్తం మార్కుల శాతం యూనివర్శిటీ లేక బోర్డు పేరు ఇటీవల అధికారులచే అటెస్ట్ చేయబడిన సర్టిఫికెట్లు, (7) దరఖాస్తుదారునికి అభిలాషగల డివిజన్ మరియు బ్రాంచి పేరు (అనగా పోస్టర్, ఆర్. యం. యస్. మొదలగునవి.) రిజిస్ట్రేషన్ నెంబరు మరియు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి పేరు రిజిస్ట్రేషన్ నెంబరు రద్దు అయ్యే తేదీ (8) దరఖాస్తుదారు సంతకం.

నోట్: (1) అభ్యర్థి తాను దరఖాస్తు చేస్తున్న యూనిట్లో ఉన్న ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో దేనిలోనైనా తాను రిజిస్టరు చేయించుకొని ఉండాలి. అభ్యర్థి తాను అపాయింటెడ్ మెంటు డివిజన్/ యూనిట్ కొరకు దరఖాస్తు చేయవచ్చు అయితే అతను ఆ డివిజన్/ యూనిట్ ప్రాంతంలోని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో రిజిస్టర్ చేయించుకోవాలి. అనగా హైదరాబాదు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో రిజిస్టరు చేయించుకున్న అభ్యర్థి తాను విజయవాడ లేక గుంటూరు మొదలగు డివిజన్లకు దరఖాస్తు చేయరాదు. పోస్టులు మరియు ఆర్. యం. యస్. ఆ ప్రాంతాలు ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో తెలుసుకొనవచ్చును.

2. అభ్యర్థి ఒక వేళ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి పేరు లేక రిజిస్ట్రేషన్ నంబరు లేక రెండు వ్రాయకపోయినట్లయితే వారిదరఖాస్తులు అంగీకరించబడదు. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలో రిజిస్ట్రేషన్ ఇక ముందు అమలులో ఉంటుంది.

3. అభ్యర్థి దరఖాస్తులోని 7 వ కాలంలో తాను దరఖాస్తుచేసిన డివిజన్/యూనిట్ పేరు (అనగా పోస్టల్/ ఆర్. యం. యస్./ ఆర్. యస్. ఒ.) ప్రత్యేకంగా తెలియజేయాలి.

ఏ డివిజన్ అయినా లేక ఎక్కడైనాలాంటి అస్పష్టంగా ఉన్న దరఖాస్తులు అంగీకరించబడవు

4. పుట్టిన తేదీ క్రీస్తుశకంలో మెట్రిక్యులేషన్ లేక సమానమైన పరీక్షలో చేర్చబడినట్లయితే డాక్యుమెంటరీ ఎవిడెన్స్ అటెస్టు చేసిన కాపీ (యస్.యస్.యల్ సి / టి. సి. మొదలగు వాటిలోని మొదటి సేకరి లాగా) జతపరచి పంపాలి.

5. కులము సర్టిఫికెటు (షెడ్యూలు కులము, షెడ్యూలు జాతి అభ్యర్థులకు మాత్రమే) నిర్ణీత అధికారిచేత జారీచేయబడినది జతపరచాలి.

6. మార్కులషీట్లు, ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి పేరు మొదలగు ఏ డాక్యుమెంట్లు అయినా దరఖాస్తు దాఖలు చేసిన తరువాత వంపిన అంగీకరించబడవు.

7. ఎట్టి పరిస్థితిలోను డ్యూ తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరించబడవు.

8. తెలుగులో నాలెడ్జి కలిగిన ఆర్.యల్.ఒ. క్లర్కులకు ప్రాధాన్యత యివ్వబడుతుంది

కవరుమీద పెద్ద అక్షరాలతో "అప్లికేషన్ ఫర్ రిక్రూట్‌మెంట్ టు క్లరికల్ అండ్ అల్లయిడ్ క్యాడర్" అని వ్రాయాలి.

నోట్: దరఖాస్తుతో ఒరిజినల్ సర్టిఫికెట్లు దాఖలు చేయరాదు. అటెస్ట్ చేసిన కాపీలు మాత్రమే పంపాలి.

పోస్టుమాస్టర్ జనరల్,
ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్.

davp 710 (943)/73/Adv VII dt 2-2-74.

వైస్‌ఛాన్సలర్‌కు ఎస్. ఎఫ్ ప్రతినిధివర్గం మెమోరాండం

బాపట్ల, ఆగస్టు 21

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రతినిధివర్గం శ్రీయుతులు రాంనరసింహారావు (అధ్యక్షులు), ఎ. శ్రీరామమూర్తి (కార్యదర్శి), వి. నరసింహారావు (కార్యవర్గ సభ్యులు) నాయకత్వాన ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎం. ఆర్. అప్పారావును యీ నెల 6 వ తేదీన కలుసుకొని విద్యా విధానంలో సంస్కరణలకు సంబంధించి కొన్ని సూచనలతో కూడిన మెమోరాండాన్ని సమర్పించారు.

అశాస్త్రీయమయిన, ప్రజాస్వామికంగా లేని ప్రస్తుత విద్యా విధానం సామాన్య మానవునికి అందుబాటులో లేదని, సామాన్య విద్యార్థుల జీవితాలతో దోనెవస్తు యింకా చెలగాటమాడుతూనే వున్నాయని మెమోరాండంలో తెలిపారు.

మార్కుల పద్ధతిమీద, అడ్మిషన్లు జరగాలని యూనివర్శిటీ అధికారుల అనుమతి, తనిఖీ వుండాలని, అడ్మిషన్ల సమయంలో సాంకేతిక విషయాలకు తావివ్వకుండా వుండాలని, ప్రతి సబ్జెక్టుకు విధిగా రిజిస్ట్రేషను ఫీజు వసూలు చేయటం అపాలని వీర్కొన్నారు.

ఎస్. సి. ఎస్, ఎస్. టి, ఎన్‌లకు నిజిస్ట్రేషను ఫీజులు యూనివర్శిటీ అధికారులు మూడవ వంతే వసూలు చెయ్యాల్సివుండగా అంతకుమించి వసూలు చేస్తున్నారు. అది జరగకుండా చూడాలని విద్యార్థి ఫెడరేషను ప్రతినిధివర్గం కోరింది.

ఉపాధ్యాయుల- విద్యార్థుల నిష్పత్తిని 1:40 కి తగ్గకుండా వుంచాలని స్పష్టం చేసింది.

టోపనా పద్ధతుల నిషయంలో పరిశ్రమలు, క్షేత్రాలు, జ్యుడీషియరీ, లెజస్లేటర్స్‌లాంటి రంగాలలో నిర్బంధ కార్యక్రమం నిర్ణయించబడాలని సూచించారు.

కొత్త ప్రచురణలవల్ల విద్యార్థులకుండే అభిరుచినిబట్టి, వారి సూచనలతో కొత్త పుస్తకాలతో లైబ్రరీలను అభివృద్ధి చేయటానికి కూడా కార్యక్రమం అవసరమని మెమోరాండం అభిప్రాయపడింది

పాఠ్యగ్రంథాలలో మతపరమైన, ప్రజాస్వామ్యవిరుద్ధమైన, అశాస్త్రీయమైన విషయాలవల్ల విద్యార్థి ఫెడరేషన్ తీవ్ర నిరసన వ్యక్తంచేసింది

అలాంటి అంశాలను తొలగించి, వాస్తవికమైన, సెక్యులర్, సోషలిస్టు దృష్టితో కూడిన భాగాలను పాఠ్యగ్రంథాలలో పొందుపర్చాలని, సిలబస్‌ను రూపొందించడటానికి విద్యార్థుల సలహా కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని, ఒక ప్రధానమైన రెండు ఇతర సబ్జెక్టులు చదివేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించాలని మెమోరాండంలో కోరారు.

ఎస్తుత పద్ధతి విద్యార్థుల ప్రావీణ్యతను గాక, జ్ఞాపకశక్తిని పరీక్షించేదిగా మాత్రమే వుందని పేర్కొన్నారు. యూనివర్శిటీ అవరణలో పోలీసు క్యాంపులు పెట్టినంత అక్రమ పద్ధతులను అధికారులు అరికట్టలేరని. మంచి విద్యా విధానం, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, కలుగజేయటంద్వారానే అది సాధ్యమని పేర్కొన్నారు. డిటెన్షనీ పద్ధతిలేకుండా ప్రతి సంవత్సరం పరీక్షలు జరగాలన్నారు.

సాహిత్య, సాంస్కృతిక, పైజ్ఞానిక కార్యక్రమాలు కూడా విద్యార్థుల అసక్తి కలుగజేసే పాత్రవహిస్తాయి గనుక చర్చలు, క్విక్ పోటీలు, మోడల్ పార్లమెంట్లు, కథలపోటీ, నిర్వహించాలన్నారు.

యూనివర్శిటీ కమిటీలలో ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల, సాంస్కృతిక సంస్థల ప్రతినిధులతోపాటు విద్యార్థి ప్రతినిధులు కూడా వుండాలని సూచించారు

ఈ మెమోరాండాన్ని సానుభూతితో పరిశీలించగలనని వైస్‌ఛాన్సలర్ సమాధానమిచ్చారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వానికి మరి కొన్నిదేశాలగుర్తింపు

కలకత్తా, ఆగస్టు 23

బంగ్లాదేశ్‌లోని కొత్త ప్రభుత్వాన్ని మరో 8 దేశాలు గుర్తించినట్లు రేడియో బంగ్లాదేశ్ ప్రకటించింది.

యుగోస్లావియా, అర్జెంటైనా, ఆస్ట్రేలియా, బెల్జియం, లిబియా. మొరాక్కో, ఇటలీ, దక్షిణకొరియాలుకొత్త ప్రభుత్వాన్ని గుర్తించినట్లు రేడియో బంగ్లాదేశ్ తెలిపింది.

రాత్రి 11 గంటలనుండి 5 గంటలవరకు ఏడుగంటలపాటుఢాకా, టుంగీనాగాయణగంజ్ ఖుల్నా, ఖలీష్‌పూర్‌లలో కర్ఫ్యూ కొనసాగుతుందనీ, మిగిలిన దేశమంతటా కర్ఫ్యూ వుండదనీ ఆ రేడియో తెలిపింది.

బంగ్లాదేశ్‌కు సహాయం నిమిత్తం ఆస్ట్రేలియా ప్రభుత్వం ఒక సహాయ పథకం రూపొందిస్తోందని. కాన్‌బెర్రాలో యీ భారంలోనే ఆ పథకంపై సంప్రతింపులు జరుగుతాయనీ తెలిపింది.

ఆస్ట్రేలియా ప్రభుత్వం తొండకర్ ముస్తాక్ అహ్మద్‌కు అందచేసిన అభ్యర్థనం ఎప్పటికీ చెల్లుతుందని రేడియో ఆస్ట్రేలియా తెలిపినట్లు రేడియో బంగ్లాదేశ్ తెలిపింది.

బంగ్లాదేశ్‌లోని యుగోస్లావియా రాయబారి విదేశాంగ మంత్రి అబూసయ్యద్‌చౌదరిని కలుసుకొని, ఆయనకు తన శుభాకాంక్షలు తెలిపి, బంగ్లాదేశ్ అధ్యక్షునికి, ఆయన ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. కొత్త ప్రభుత్వంతో తమ దేశం పూర్తి సహకారం కొనసాగిస్తుందని హామీ యిచ్చినట్లు రేడియో బంగ్లాదేశ్ తెలిపింది

అధ్యక్షుడు తొండకర్ ముస్తాక్ అహమ్మద్ మామూలుగా వుండే దౌత్యాధికారులు భద్రతా దళం లేకుండానే నేడు తొలిసారి ఢాకాలోని పచివాలయాన్ని సందర్శించారు.

అయన ఢాకాలో పి. జి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కవి కాజీ నజ్రుల్ ఇస్లామ్‌ను, వృద్ధ నాయకుడు మౌలానా భసానీని సందర్శించారు.

వాణిజ్య కార్పొరేషన్ ఛైర్మన్ తొలగింపు

బంగ్లాదేశ్ వాణిజ్య కార్పొరేషన్ ఛైర్మన్ గులామ్ అక్బర్‌చౌదరిని అధ్యక్షుని ఉత్తర్వుద్వారా, అవధవినుండి తొలగించినట్లు రేడియో బంగ్లాదేశ్ తెలిపింది

బంగ్లాదేశ్‌లోదిలగుబాటుఅనంతరంతొగించబడిన ఉన్నతాధికారులలో మాయన రెండవవారు. బంగ్లాదేశ్ రెడ్ క్రాస్ ఛైర్మన్ గాజీ గులామ్ ముస్తాఫా యిదివరకే ఆర్థ పదవినుండి తొలగించబడిన విషయం పాఠకులకు విదితమే.

మంత్రివర్గ సమావేశం

బంగ్లాదేశ్ మంత్రివర్గం నేటి రాత్రి వంగభవన్‌లో సమావేశమై దేశంలో పొడవు అమలుజరిపేందుకు కొన్ని తీర్మానాలు తీసుకుంది.

బంగ్లాదేశ్ రేవుల్లో మామూలు పరిస్థితులు

బంగ్లాదేశ్‌లోని అన్ని ప్రధాన రేవుల్లో సాధారణ పూర్తిగా మామూలుపరిస్థితులు,నెలకొన్నట్లు, 11 నౌకల నుండి 60 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేయడం జరిగిందనీ రేడియో బంగ్లాదేశ్ తెలిపింది.

ఆహార ధాన్యాలతోబాటు, వివిధ ప్రధాన రేవులలో 17 నౌకల నుండి సిమెంటు దిగుమతి చేయబడుతోందని తెలియజేసింది

దేశంలో వివిధ ప్రాంతాలకు ప్రభుత్వం 9200 టన్నుల ఆహార ధాన్యాలు రైలు, రోడ్డు రవాణా ద్వారా ప్రభుత్వం పంపించింది. వర్షిమాసియానుండిచిట్టగాంగ్ తదితర రేవులకు బదు టాంకర్ల లో పెట్రోలు వచ్చిందనీ, టాంకర్లనుండి దిగుమతి ప్రారంభమయినట్లు తెలిపింది.

సాంకేతిక నైపుణ్యంలో స్వావలంబనను సాధించే ఒప్పందం

న్యూఢిల్లీ, ఆగస్టు 23

సాంకేతిక నైపుణ్యంలో స్వావలంబనను, అల్యూమినియం ఉత్పత్తిలో గొప్ప విజయాల సాధనకు సంబంధించిన ఒప్పందంపై భారత అల్యూమినియం కంపెనీ, మెటలార్జికల్ మరియు ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ (ఇండియా) లిమిటెడ్‌లు నేడు సంతకాలు చేశాయి.

మాల్కో (భారత అల్యూమినియం కంపెనీ) చైర్మన్ శ్రీ యన్. సేనగుప్తా, మెకల్(మెటలర్జికల్ అండ్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ లిమిటెడ్) మేనేజింగ్ డైరెక్టరీ శ్రీ కె. సి. మోహన్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో పై విషయం తెలియచేశారు.

ఇతర వర్ధమాన దేశాలలో అల్యూమినియం ప్రాజెక్టులను నెలకొల్పేందుకు కూడా ఈ ఒప్పందం దారితీస్తుంది. ఈ రెండు ప్రభుత్వరంగ సంస్థలే.

భూములు స్వాధీనానికి ఆర్డినెన్సు

బీహారు ప్రభుత్వ నిర్ణయం

పాట్నా, ఆగస్టు 23

వివిధ అభివృద్ధి పథకాలను త్వరగా పూర్తి చేయడానికి, ప్రత్యేకించి ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేవలం నోటీసు ఇవ్వడం ద్వారా ఏ భూములైనా స్వాధీనం చేసుకొనుటకు వీలుగా బీహారు ప్రభుత్వం ఆర్డినెన్సు తారీచేయడానికి నిర్ణయించింది

ఈ ఆర్డినెన్సు వలన పంట కాలవ నిర్మాణానికి, వివిధ పారిశ్రామిక ప్రదేశాలకు భూమిని సేకరించే అవకాశం కలుగుతుంది

అంతేగాకుండా భూమిని 'స్వాధీనం చేసుకొన్న అనంతరమే ఆ భూమికి చెల్లించాల్సిన నష్టపరిహారం తదితర వివరాలు నిర్ణయించబడతాయి

ప్రస్తుతం భూమి యజమానితో నష్టపరిహారం, ఇతర అంశాలు పరిష్కారం అయిన పిదపనే ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకోవాల్సి వుంది

అమృతాంజనం

తలనొప్పి, జలుబు, ఇతర బాధలను నిరపాయంగా చప్పున పోగొడుతుంది

జలుబులు, వళ్లునొప్పి, కండరాల నొప్పి, వెణుకులు, తలనొప్పి—చప్పున తగ్గాలంటే అమృతాంజనం బాడండి. బాధగా వున్నదోట అమృతాంజనం రాయండి తక్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, ఆదాబేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకి లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది.

అమృతాంజన్ లిమిటెడ్
AM/7570

రేపల్లెతాలూకాలో 8 వేలయకరాల్లో నాటువేసిన పొలాలు మునక

రేపల్లె, ఆగస్టు 23

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాలో అధికమైన ముదురుకాల్వ భట్టిప్రోలు ప్రదేశాన చివర భాగం స్టేటుకట్టే పూర్తి కానందున, చిన్నచిన్న మురుగు కాల్వలు ప్రవహించుమార్గము లేనందువల్ల నాటువేసినపొలాలు లై వేండులో దాదాపు 8 వేల యకరాల వరకు దెబ్బతిన్నవి చిన్న మురుగు నిల్వలలో తూటివాడ వివరీతంగా ప్రాకినందువల్ల నీరు నడవక వర్షము కురిసిన నీరు పొంగి పైన మునక సంభవించినది. ఎక్కువగా జిన్నె, బాడెక్కల ఏరియాలా రైతులు ఎక్కువగా నష్టపోయినారు యితర ప్రాంతములలోకూడా కొంత దెబ్బతిన్నది కొంతపొలం మరల తిరిగి వరుసగా నాటు వేయవలసిన పరిస్థితి ఏర్పడినది దాదాపు పూర్తిగా దెబ్బతిన్న రైతులు మరల ప్రకృతి సరిలేక, కాల్వమరమ్మతులు సరిలేనందువల్ల దావణ పంటకూడా ఏరి పుటుందో అని ఆందోళన చెందుతున్నారు. (వి. వి.)

పండిట్ వినాయకరావు మృతి

పూనా, ఆగస్టు 23

ప్రముఖ సంగీత విద్వాంసుడు, "పద్మభూషణ్ పండిట్ వినాయకరావు పట్వర్ధన్ నేడిక్కడ మరణించాడు. అయన వయస్సు 78 సంవత్సరాలు.

ఆయనకు నలుగురు కుమారులు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

వివాహములు

అధునాతన, పురాతన, వర్ణాంతర కులాంతర, మతాంతర, సాంఘిక, నాంస్కృతిక వివాహములు కావలసిన యువతీయువకులు, చెయ్యాల్సిన పెద్దలు మా సంస్థలో సభ్యులుగా చేరండి. వివరములకు:

Marriage Links Patamata, Vijayawada-6 Phone 86-358.

తప్పక చూడండి!



తగ్గించినఖరీదు-

ఇప్పుడు కేవలం 90* పైసలే సరళ్ సబ్బు

*గరిష్ట చిల్లర దర
స్థానిక పన్నులు అదనం

చూడ చక్కని రూపం

స్నానానికి అపురూపం

సరళ్ సబ్బు యొక్క విశిష్టతలు
ఇప్పటికే వ్రజల మనసులను దోచుకున్నాయి. రారాజుమైన మరగ పెట్రోల్ అని వ్రజలు మెచ్చినవాసన
ఇక ధర అంటారా మిమ్మల్ని ముగ్ధుల్ని చేస్తుంది. అవును! ఇప్పుడు ఈ గొప్ప స్నానం సబ్బు మీకు కేవలం 90 పైసలకే లభిస్తోంది
ఇంత విలువైన సబ్బుకు ఆరు నెలలకు సరిపడే సబ్బులను ఇప్పుడే ఎందుకు తెచ్చుకుని ఉంచుకోకూడదు.

గొప్ప స్నానం సబ్బు—సరళ్

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SARAL 2-140 TL



రేడియో

మంగళవారం ఆగస్టు 26
శక 1897 భాద్రపద 4

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కి. హె.)

6.00 వందే మాతరం 6.10 భక్తిరంజని - నారాయణదాసు, త్యాగరాజ కృతులు: 7.15 సంగీత శిక్షణ - (సీనియర్లకు); 7.30 చిత్రసీమ. 11.45 ఉన్నత పాఠశాలలకు - విజ్ఞాన శాస్త్ర పాఠం - 9 వ తరగతి; 12.05 సంగీత సుధ: 1.10 చిత్రసీమ: 2.10 హైస్కూళ్ళకు: 5.30 ఎం. యస్. మహాదేవన్ - గాత్రం: 7.55 విజయవాడవలె; 8.00 నాటిక; 8.30 మీరు కోరిన పాటలు: 9.45 సినిమా ట్యూన్లు: 10.00 ఎం. ఎస్. మహదేవన్ - గాత్రం: 10.30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కి. హె.)

6.00 వందేమాతరం, శుభోదయం ప్రసార విశేషాలు 6.05 భక్తిరంజని - దేశభక్తి గేయము, రామకర్ణామృతం, భజనలు, 7.15 సంగీత శిక్షణ - (సీనియర్లకు); 7.30 ఫిల్మ్ సంగీతము - (భక్తి గీతాలు) తల్లీ కొడుకులు, స్వర్ణగౌరి, సుగుణసుందరి కథ: 8.20 ఎం. వి. సత్యనారాయణరావు - వయొలిన్: 11.45 ఉన్నత పాఠశాలలకు: 1.20 లలితసంగీతం- సి. హెచ్. వి సుబ్బారావు: 2.10 హైస్కూళ్ళకు: 5.30 హైద్రాబాద్ వలె; 6.30 యువవాణి: 7.45 చిత్రతరంగిణి: 7.55 చెరుకులు: 8.00 నాటిక- (మద్రాసు నుండి): 9.45 లలిత సంగీతం- సి. హెచ్. వి. సుబ్బారావు: 10.00 అలీ అక్బర్ ఖాన్ - సరోద్: 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

322.6 మీ. (936 కి. హె.)

ప్రసారము - 11

6.00 వందేమాతరం, మంగళధ్వని: 6.05 భక్తిరంజని - అంజనేయాష్టకం, కృష్ణ కర్ణామృతం: 6.30 పుష్పాంజలి - (భక్తి గేయాలు) శ్రీ కృష్ణ తులాభారం, నర్తనశాల, కనకదుర్గ పూజామహిమ:

ప్రసారము - 11

12.05 మధుమంజరి - పల్లెటూరి బావ, నీతి నిజాయితీ, శాంతి నిలయం, శ్రీకృష్ణతులాభారం, తాతా మనవడు, మనవు మనసు: 1.20 మధురిమ - కలిసొచ్చిన అదృష్టం;

(1, 11 ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము - 111

6.15 స్థానిక ప్రకటనలు, ప్రసార విశేషాలు, ఛరలు, వాతావరణ; 8.30 స్వర మాలిక - కిన్నెర వయసు, కుల గౌరవము, లైలా మజ్నూ, లక్షాధికారి;

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

433.6 మీ. (90 కి. హె.)

ప్రసారము 1

6.00 వందే మాతరం: 7.30 చిత్రాంజలి - పాండురంగ మాహాత్మ్యం, జయభేరి, పాండవ వనవాసం; 7.4. సంగీతామృతం- అల్‌గుడి జి. జయరామన్ బృందం, గాత్రం;

ప్రసారము - 11

1.10 చిత్రజగత్తు - పిడుగు రాముడు, అమాయకుడు, మూగ మనసులు;

ప్రసారం 111

6.30 డి. శేషగిరిరావు - వయొలిన్: 9.30 అభినవి - శ్రోతల కోరిన పాటలు: (మిగతా కార్యక్రమాలు హైద్రాబాద్ వలె);

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. పింకచేశ్వరరావు, ఎడిటర్: పి. రామారావు, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004 R No 1138/57.